18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 23 జనవరి 2025 | పేజీలు 14

# పరిటాల రవి వర్ధంతికి సిద్ధమవుతున్న వెంకటాపురం

**వర్ధంతి ఏర్పాట్లలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ బిజీ బిజీ..**

**పరిటాల అభిమానులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు...**

**భద్రతా పరంగా చర్యలు చేపట్టిన పోలీసులు...**



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురం సిద్ధమవుతోంది. సరిగ్గా 20ఏళ్ల క్రితం, 2005 జనవరి 24వ తేదీన ఆయన అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద శత్రువుల చేతిలో నేలకొరిగారు. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 24వ తేదిన వర్ధంతి కార్యక్రమం వెంకటాపురంలో నిర్వహిస్తున్నారు. వేలాదిగా పరిటాల అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ వర్ధంతికి హాజరవుతుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ ముఖ్యనాయకులు, ఇతర ప్రముఖులు ఈవర్ధంతి కార్యక్రమానికి వస్తుంటారు. ఈసారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా జనం వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవి తనయుడు, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి

మిగతా 2లో




## వెంకటాద్రిపల్లిలో ప్రారంభమైన అల్ట్రా మారథాన్ 10కె రన్

**పాల్గొన్న ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచు ఫెర్రర్, జువాన్ మాన్యుయేల్**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి గ్రామంలో బుధవారం ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్, జువాన్ మాన్యుయేల్, విశాల్ పేర్రర్, సీఐ చిన్న గౌస్, చైర్మన్ తిప్పేస్వామి పాల్గొని జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా వెంకటాద్రి పల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంచు ఫెర్రర్, జవాన్ మాన్యుయేల్, విశాల్ ఫెర్రర్ పాల్గొని మాట్లాడుతూ వెంకటాద్రిపల్లి లోనే 10కే అల్ట్రా మారథాన్ ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశం ఆర్డిటి సంస్థ ప్రథమంగా వెంకటాద్రిపల్లిలో ఆర్డిటి వైద్యశాల ప్రారంభించడం జరిగిందని, అందువలన ఇక్కడి నుంచి 10వ 10 కే ప్రారంభించడం జరిగిందని, 10కే రన్ దాదాపు600 గ్రామాలను కవర్ చేయడం

మిగతా 2లో




# రోగుల బాధలు వర్ణనాతీతం!

అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు వీడడం లేదు. పర్యవేక్షణ కరువవడంతో సిబ్బంది ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ వారి నిర్లక్ష్యపు ధోరణి రోగులకు శాపంగా మారింది. ఉన్నతాధికారుల నిర్లక్ష్యపు వ్యవహారంతో రోగుల అవస్థలు రోజురోజుకు తీవ్రస్థాయిలో మారిపోతున్నాయి. కనీసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో పెద్ద ఆసుపత్రికి స్ట్రెచ్చర్లు, వీల్ చైర్ లేక రోగుల అవస్థలు పడుతున్న వైనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.

■ అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**స్ట్రెచ్చర్లు, వీల్ చైర్ లేక రోగుల అవస్థలు**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**ఆసుపత్రికి మాయదారి రోగం**

**నిర్లక్ష్యపు అంచున విధులు**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కొట్టాలపల్లి చెందిన వివాహిత సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఆమెకు ప్రథమ చికిత్సలు అందించి అనంతరం ఆమెను అత్యవసర వైద్య విభాగానికి తరలించారు. ఆమెకు ఇతర విభాగం లోని వార్డుకు తరలించేందుకు కనీసం స్ట్రెచ్చార్, వీల్ చైర్ కూడా లేకుండా ఆమె భర్త ఆమెకు సహాయంగా ముందుకు తీసుకు వెళుతున్నాడు. ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం జరుగుతున్న పర్యవేక్షించాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉండడంతో ఇలాంటి



మిగతా 3లో




# జూనియర్ డాక్టర్లపై మామూళ్ల దందా

**పైసలిస్తేనే డాక్టర్ల పనులు...**

**ఆయన వేధింపుల నుంచి రక్షించండి మహాప్రభో!**

**జూనియర్ డాక్టర్లపై ఓ సెక్షన్ ఆఫీసర్ మామూళ్ల దందా...**

**పైసలిస్తేనే పనులు...**

**డిఎంహెచ్ఓలో సీనియర్ అసిస్టెంట్ /సెక్షన్ ఆఫీసర్ నిర్వాకం**

**ఉన్నతాధికారులు మేలుకోకపోతే ఆరోగ్యశాఖకే చెడ్డ పేరు**

**అవస్థలు చెప్పుకోలేక నలిగిపోతున్న జూనియర్ డాక్టర్లు**

**డిఎంహెచ్ఓ కార్యాలయంలో అధికారుల నిర్వాకం**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆయన ఒక సీనియర్ అసిస్టెంట్. పనితీరు, అనుభవం ఉండడంతో ప్రశ్నించేవారు లేకపోవడంతో ఆయన ఆడింది ఆట పాడింది పాటగా మారిపోయింది. నాలుగేళ్ల కిందట మిగిలిన జూనియర్ డాక్టర్లందరూ ఆయన కనుసన్నల్లో పని చేయాల్సి వస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు కార్యాలయం నుంచి ఏ చిన్న పని జరగాలన్నా ఆయన అనుమతి లేనిది జరగదు. ఇదంతా జిల్లా వైద్యాధికారికి తెలిసే జరుగుతోందా ? లేక ఆ సీనియర్ అసిస్టెంట్ అధికారి పేరు చెప్పుకొని అడ్డగోలు దందాలు మొదలుపెట్టాడా? అన్నది ఉన్నతాధికారులే తేల్చాలి.

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** పుట్టపర్తి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అవినీతి దందాకు అంతులేకుండా పోతోంది. జూనియర్ డాక్టర్లను లక్ష్యంగా చేసుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఏ చిన్న పని కావాలన్నా మామూలు ఇవ్వందే అక్కడ సీనియర్ అసిస్టెంట్ పని చేయడం లేదు. జిల్లాలోని 32 మండలాల్లోనూ 2021 -22 మధ్య విధుల్లో చేరిన జూనియర్ డాక్టర్లు దాదాపు 60 మంది వరకు విధులు నిర్వహిస్తున్నారు. రెగ్యులరైజ్ , సర్వీస్ రిజిస్టర్ ఓపెనింగ్ చేయాలన్న, ఫేస్ రిజిస్ట్రేషన్, ఈ హెచ్ ఎస్, ఏవైనా క్లైములు, మెటర్నటీ లివ్వులు కావాలన్నా

02



# అస్తమించని సూర్యుడు రవన్న

- రాయలసీమలో 47ఏళ్ల పాటు వెలుగునిచ్చిన నిప్పుకణిక
- కమ్యూనిస్టు పోరాటాల నుంచి ప్రజానేత వరకు ప్రస్థానం
- శత్రువులకు సింహస్వప్నం.. బడుగులకు ఆరాధ్య దైవం
- ఫ్యాక్షనిజాన్ని అంతమొందించి.. శాంతి కుసుమాలు పూయించిన నేత
- 20 ఏళ్లైనా తరగని అభిమానం.. చెరగని ముద్ర వేసుకున్న పరిటాల రవీంద్రుడు

04

## పరిటాల రవి వర్ధంతికి సిద్ధమవుతున్న వెంకటాపురం

▸▸ మొదటి పేజీ తరువాయి

పరిటాల శ్రీరామ్ స్వయంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజక వర్గంలోని కీలక నాయకులంతా ఇవాళ వెంకటాపురం తరలివెళ్లారు. భారీగా వచ్చే అభిమానుల కోసం ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్నదానిపై సునీత, శ్రీరామ్ తో చర్చించారు. మరోవైపు పోలీసు అధికారులు కూడా వెంకటాపురంలో ఈ ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా ఎలాంటి చర్యలు చేపట్టాలి, వాహనాల పార్కింగ్, వీఐపీల రాక తదితర అంశాల గురించి సునీత, శ్రీరామ్ తో చర్చించారు. ఐదురోజుల ముందు నుంచే వెంకటాపురంలో హడావుడి మొదలైంది.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

### ఘటన స్థలాన్ని పరిశీలించిన రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం గ్రామంలో కొన్ని నెలల క్రితం గుడారలు వేసుకుని, జీవనం సాగిస్తూ, అనుమానాస్పద స్థితిలో ఓబులాపురం గ్రామ శివారులో మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు మహారాష్ట్రలోని సంచార జాతులకు చెందిన వారిగా అనుమానం ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఘటన స్థలాన్ని బుధవారం పరిశీలించారు. అనుమానాస్పద స్థితిలో పల్లె బోస్లే (40) వ్యక్తిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఉదయాన్నే క్లూస్ టీం పరిశీలించి ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. అనుమానాస్పద మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఆఫీసు లో మాత్రమే చెల్లించండి

### ప్రజలకు పిలుపునిచ్చిన మున్సిపల్ కమిషనర్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** సైబర్ నేరగాళ్ల కాల్స్ మరియు మెసేజ్ లాంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో జరిగిన సంఘటనల వివరాలను వెల్లడించారు. రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారస్తులకు, సామాన్య ప్రజలకు మున్సిపల్ కమిషనర్ పేరుతో మీరు కట్టవలసిన ట్రేడ్ లైసెన్స్ లు మరియు బకాయిలు తక్షణమే చెల్లించాలని కాల్ చేసి గూగుల్ పే, ఫోన్ పే నంబర్ ను చెప్పి వినియోగదారులను మోసం చేసేలా సైబర్ నేరగాళ్లు వల వేస్తున్నారాన్నారు. ఇలాంటి మోసపూరితమైన ఫోన్ కాల్స్ ను నమ్మకుండా అప్రమత్తమైన ఒక వ్యక్తి బుధవారం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి విచారించగా మున్సిపల్ కమిషనర్ తాను ఎవరికీ కాల్ చేయలేదని చెప్పడంతో , సైబర్ నేరగాళ్ల పనే అంటూ వారికి తెలియజేసినట్లు చెప్పారు. మున్సిపాలిటీకి కట్టవలసిన బకాయిలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించడానికి మున్సిపాలిటీకి గూగుల్ పే, ఫోన్ పే ఉండదని చెప్పామన్నారు. నేరుగా కార్యాలయానికి వచ్చి కట్టవలసి ఉంటుందని వివరించినట్లు ప్రజలకు తెలిపానన్నారు. దీంతో వారు కార్యాలయంలో చెల్లించాలన్నారు. కావున ప్రజలు సైబర్ నేరగాళ్ల కాల్స్ కు స్పందించకూడదని ప్రజలను అప్రమత్తం చేశాడు. 6305270329 మరియు 7592005638 నెంబర్లనుండి వచ్చే కాల్స్ కు స్పందించకూడదని తెలిపారు. ఇప్పటికే రాయదుర్గం లో ఐదుగురికి సైబర్ నేరగాళు కాల్స్ చేశారన్నారు. ఇలాంటి కాల్స్‌పై ప్రజలుఅప్రమత్తంగా ఉండాలన్నారు.

## దేవర ఉత్సవాల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరు

### ముఖ్య అతిథులుగా ఆహ్వానించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజక వర్గం, కూడేరు మండల పరిధిలోని ముద్దులాపురం,ఉదిరింపుకొండ గ్రామాలలో జరిగిన ఊరి దేవర కార్యక్రమాలకు స్థానిక మండల గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు ఆహ్వానాల మేరకు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ దేవర కార్యక్రమంలో బుధవారం హాజరు కావడం జరిగినది. బిజెపి అనంతపురం జిల్లా నూతనఅధ్యక్షులుగా ఆయన నియామకం కావడం మొట్టమొదటిసారిగా కూడేరు మండల బిజెపి నాయకుల ఆహ్వానాల మేరకు ముద్దులాపురం దళితుల కాలనీలో ముత్యాలమ్మ ఆలయమును సందర్శించి, ఆలయమునందు ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా రాష్ట్ర బిజెపి పార్టీ హైకమండ్ ఆదేశాలతో, జిల్లా పార్టీ నాయకుల సహాయ సహకారాలతో బిసి కురుబ సామాజిక వర్గానికి చెందిన నాకు అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షునిగా ఎన్నుకోవడం, నా సొంత మండలం కూడేరు అయిన గ్రామ దేవర ఉత్సవాలలో పాల్గొనడం ఎంతో సంతోషకరమైన విషయమని, విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శివరాంపేట ఆంజనేయులు, సుధాకర్ స్వామి, సదానంద, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, కదిరప్ప, రాజు, బాలకృష్ణ, రమేష్ తదితరులు బిజెపి మండల నాయకులు ఆయన వెంట పాల్గొన్నారు.

### 13వ జాతీయ పాఠశాల చెస్ ఛాంపియన్‌షిప్

## (అండర్-9 బాలికలు)లో ద్వితీయ స్థానం సాధించిన అరవ విశ్వాణి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రతిభ మరియు కృషి రెండింటినీ ప్రతిబింబించే అద్భుతమైన విజయంలో 17.01.2025 నుండి 21.01.2025 వరకు జరిగిన ప్రతిష్టాత్మక జాతీయ అండర్ -9 స్కూల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో గుంతకల్‌కు చెందిన 7 సంవత్సరాల యువ చదరంగ తేజం అరవ విశ్వాణి రెండవ స్థానంలో నిలిచింది. పెద్దాపురంలో జరిగిన ఈ టోర్నమెంట్లో దేశవ్యాప్తంగా 12 విభిన్న విభాగాల్లో 1200o మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అరవ విశ్వాణి, ఎంతో అంకితభావంతో, టోర్నమెంట్ అంతటా తన అసాధారణ నైపుణ్యాలు మరియు వ్యూహాన్ని ప్రదర్శించింది. అక్కడ ఆమె ఆసియా ఛాంపియన్ నక్షత్ర మరియు టాప్ సీడ్ ఆరణ్యతో డ్రా చేసుకుంది. వరుస విజయాలతో 9 రౌండ్లలో 7 పాయింట్లు సాధించింది. ఇది ఆమెకు మొదటి టోర్నమెంట్ మరియు టోర్నమెంట్‌లో రేటింగ్ లేని ప్లేయర్‌గా ప్రవేశించింది. ఇలాంటి టోర్నమెంట్‌లో రెండవ స్థానం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అరవ విశ్వాణి అన్నారు. ఈ అనుభవం నాకు చాలా నేర్పింది మరియు నా కోచ్ దుర్గా ప్రసాద్ వడ్డీకి నేను కృతజ్ఞురాలును. విశాఖపట్నానికి చెందిన దుర్గాప్రసాద్ వడ్డి మరియు నా తల్లిదండ్రులు అరవ రవి చంద్ర మరియు అరవ హేమ నవ్యత మరియు మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్ నాగార్జున కర్ణాటకం నాకు మద్దతుగా నిలిచారు. తన కోచ్ దుర్గా ప్రసాద్ వడ్డి, ఎఫ్ఐడిఇ ఇన్‌స్ట్రక్టర్, విన్నర్స్ చెస్ అకాడమీ,




విశాఖపట్నం, ఆన్‌లైన్ పాఠాల ద్వారా ఇచ్చిన మార్గదర్శకత్వం మరియు టోర్నమెంట్ సమయంలో ప్రత్యర్థి ప్రిపరేషన్ ఈ టైటిల్‌ను కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాయని ఆమె అన్నారు. దుర్గా ప్రసాద్ వడ్డి మాట్లాడుతూ అరవ విశ్వాణి క్రీడాకారిణిగా ఎదగడం ఒక అద్భుతమైన ప్రయాణం. రెండు సంవత్సరాల కోచింగ్‌లో, ఆమె కృషి, అంకితభావం నిజంగా ఫలించాయి మరియు ఇది ఆమెకు ప్రారంభం మాత్రమే అని నేను నమ్ముతున్నాను. గుంతకల్‌లోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల డైరెక్టర్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, సీనియర్ నేషనల్ ఆర్బిటర్ శ్రీ. నాగార్జున కర్నాటకం గారు, అరవ విశ్వానిని ఉద్దేశించి, ఆమె ఇతర యువ ఆటగాళ్లను చెస్‌లో తమ కలలను సాకారం చేసుకునేలా స్ఫూర్తినిస్తుందని ఆశించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ టోర్నమెంట్‌లలో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలనే ఆకాంక్షతో, ఆమె పోటీలో కొనసాగాలని,తన నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ చైర్మన్ కేవివి శర్మ మరియు ప్రెసిడెంట్ ఏ సురేష్ అభినందించారు.

## పంచాయతీ ఆదాయాన్ని పెంపొందించాలి డీపీఓ ప్రభాకర్



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని పంచాయతీల ఆదాయాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీపీఓ ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని వంకరాజు కాలువలోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవా లన్నారు. అలాగే పంచాయతీ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, ఈఓఆర్డీ కృష్ణకు మార్, పంచాయతీ కార్యదర్శి దేవేంద్ర, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాద్రిపల్లిలో ప్రారంభమైన అల్ట్రా మారథాన్ 10కె రన్

▸▸ మొదటి పేజీ తరువాయి




జరుగుతుందని, బుధవారం వెంకటాద్రి పల్లి లో ప్రారంభమై 170 కిలోమీటర్లు రన్నింగ్ చేసుకుంటూ గురువారం మధ్యాహ్నం 12గంటలకు బత్తలపల్లికి చేరుతుందన్నారు. ఒక కిలోమీటర్ ఒక జీవితమని ఈ రన్నింగ్ ద్వారా ఒక కిలోమీటర్ పరిగెత్తినప్పుడు ఎటువంటి అభివృద్ధి జరుగుతుందో ప్రత్యక్షంగా చూస్తారన్నారు, రన్నింగ్ చేయడంతో పాటు ప్రజల అలవాట్లు, వాళ్ళ ఆచారాలను మాకు తెలుస్తాయి అని, మొదటఈ కార్యక్రమం ఒక వ్యక్తితో పది సంవత్సరాల కిందట ప్రారంభమై, 10సంవత్సరాలుగా రన్నర్స్ పెరిగి ఇప్పుడు దాదాపు 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఆల్ట్రా మారథాన్ లో స్పైన్ దేశస్థులు సగం మంది రన్నర్స్, మిగతా సగం మంది జిల్లా యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా యువతకు ఆర్డిటి సంస్థ ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన జిల్లా యంత్రానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగ స్వామి, రీజినల్ డైరెక్టర్ జి సుబ్బారావు, ఎటిఎల్ సురేంద్ర, ఆర్డిటి సిబ్బంది, ఆర్డిటి సంఘ మహిళ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 29న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం : ఎంపీడీవో రవి ప్రసాద్




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29వ తేదిన ( బుధవారం) ఉదయం 10.30 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో జరుగునున్నట్లు ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవి ప్రసాద్ బుధవారం మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం తొలుత ఈ నెల 30 వ తేదీన ( గురువారం) నిర్వహించనున్నట్లు వెల్లడించడమైనది అని గుర్తు చేశారు. అయితే అనివార్య కారణాలతో సమావేశాన్ని ఈ నెల 29న ఒకరోజు ముందు జరుపుతున్నట్లు తెలిపారు. అదే రోజు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉన్నందున మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 30వ తేదీ బదులుగా ఈ నెల 29వ తేదిన నిర్వహించనున్నట్లు తెలిపారు. సభ్యులు, మండల స్థాయి అధికారులు మార్పును గమనించి సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా ఎంపీడీవో కోరుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా హాజెండా అంశాలతో ఎలాంటి మార్పు లేదని చెప్పారు.

## జూనియర్ డాక్టర్లపై మామూళ్ల దందా..

▸▸ మొదటి పేజీ తరువాయి

> సమస్యలపై ఆరా తీసి పరిష్కరిస్తా నెల రోజుల కిందటే నేను విధుల్లో చేరాను. జూనియర్ డాక్టర్ల సమస్య లు పెండింగ్ పనులు నా దృష్టికి రాలేదు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న పనులపై సంబంధిత సిబ్బంది నుంచి ఆరా తీసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తా.
>
> **ఫైరోజ్ బాను,**
> **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి**



ఆ డాక్టర్లను వేధింపులు గురిచేస్తూ ఆనందాన్ని పొందుతున్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కాసు లేనిదే పనిచేయడం లేదు. డబ్బులు ఎందుకు ఇవ్వాలని జూనియర్ డాక్టర్లు ప్రశ్నిస్తే ఏళ్ల తరబడి అయినా వారి పనులు ముందుకు సాగకుండా అడ్డువేస్తున్నాడు. లేకుంటే ప్రశ్నిం చిన జూనియర్ డాక్టర్లను లక్ష్యంగా చేసుకొని ముప్పు తిప్పలు పెడుతు న్నారు. జిల్లా వైద్యాధికారి పక్కనే ఉంటూ ఆయన వ్యవహరిస్తున్న తీరుపై మొత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెడ్డపేరు వస్తోందని పలువురు వాపోతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జరుగుతున్న ఈ తతంగంపై బయటకు చెప్పుకోలేక జూనియర్ డాక్టర్లు నరకయాతన అనుభవిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జరుగుతున్న అవినీతి బాగోతంపై ఉన్నతాధికారుల దృష్టి సారించి ఆ అధికారి వేధింపుల నుంచి విముక్తి కల్పించాలని జూనియర్ డాక్టర్లు వేడుకుంటున్నారు.

# సాంకేతిక విప్లవాన్ని అనుసరించాలి..

## ట్రైనింగ్ ఆఫీసర్ బి. రంగబాబు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సాంకేతిక రంగంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అది ఒక విప్లవం. ఆ విప్లవాన్ని మనమందరము తప్పకుండ అనుసరించాలని ట్రైనింగ్ ఆఫీసర్ బి రంగబాబు పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక ప్రభుత్వ బాలుర ఐటిఐ లో ప్రిన్సిపల్ రామమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ అవర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రధాన ప్రసంగం చేశారు. 10 సంవత్సరాల క్రితం ఉన్న సాంకేతికత నేడు అత్యాధునికతను సంతరించుకుంది. ఆ టెక్నాలజీని మనము అందిపుచ్చుకోకపోతే వెనుకబడి పోతాము. కావున ఆ రంగంలో ఉన్న అన్ని మెలుకులను సొంతం చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా ఉంటాయి. ఐటిఐ పూర్తి చేయగానే ప్రధానంగా మూడు అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఒకటి అప్రెంటిషిప్ 2 ఇంటర్న్షిప్ 3 నేరుగా ఉద్యోగాల్లో చేరిపోవడం. మనకున్న సిలబస్ ను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే రైల్వే, నావల్, ఎయిర్ లైన్స్, ఇస్రో తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో కూడా ఉద్యోగాలు పొందటం సులభం అవుతుందని వివరించారు. అనంతరం ఐటిఐ ప్రిన్సిపాల్ రామమూర్తి మాట్లాడుతూ మనకు హైదరాబాద్, పెనుగొండ, హిందూపూర్, దొడ్బల్లాపూర్, బెంగుళూరు నగరాల్లో ఉన్న ఇండస్ట్రియల్ కారిడార్ లో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని అందుకు తగినట్లు సెక్టార్ కౌన్సిల్ సిలబస్ ఏర్పాటు చేసి ఆ సంస్థలకు అనుగుణమైన స్కిల్సు విద్యార్థులకు నేర్పిస్తున్నామని వివరించారు. ట్రైనింగ్ ఆఫీసర్లు, అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ప్రసంగించిన రంగబాబు ని జ్ఞాపికతో సత్కరించారు.

# రోగుల బాధలు వర్ణనాతీతం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

దౌర్భాగ్యమైన పరిస్థితులు రోజురోజుకు దర్శనమిస్తున్నాయి. కనీసం ఆసుపత్రికి తగినన్ని మౌలిక వసతులు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న అధికార యంత్రాంగం పనితీరు దీనికి ప్రధాన నిదర్శనంగా చెప్పవచ్చు. కేవలం రోగులకు అందించాల్సిన మౌలిక వసతుల కల్పనలోనే ఇంత నిర్లక్ష్యం ఉంటే ప్రజల ఆరోగ్యానికి ప్రస్తుతం ప్రభుత్వాలు చేస్తున్న మేలు ఏమిటని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే రోగులకు భయం కలిగించేలా ఇక్కడి అధికారులు వైద్యులు సిబ్బంది చేస్తున్న నిర్లక్ష్యపు వ్యవహారం రోజురోజుకు మితిమీరి పోతోంది.

ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓ వార్డులో ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ (ఎఫ్ ఎన్ ఓ) తాను రోగిని వార్డుకు తరలించినందుకు తనకు మామూలు అందించాలని కోరిన వీడియో ఇటీవల తీవ్ర దుమారం రేపింది. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం సంబంధిత సిబ్బందితో మామూలు తీసుకొని ఆమెను యదేచ్ఛగా వదిలేశారు. దాంతో ఆ సిబ్బంది తన వ్యవహారాన్ని రోజువారి తంతుగా మార్చేసింది. ఇలాంటి సంఘటనలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం చోటు చేసుకుంటున్నాయి. ప్రతిరోజు ఓపి ఐపి కలిపి మూడు వేల నుంచి 4 వేల వరకు రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. వారికి సంబంధించి కనీసం పూర్తిస్థాయిలో స్ట్రెచ్చర్లు, వీల్ చైర్ లేక రోగులు అవస్థలు పడుతున్నారు. వాటిపై నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. కనీసం ఆసుపత్రికి పూర్తి స్థయిలో రోగులకు అవసరమైన కనీస మౌలిక వసతులను కల్పించడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం 100% కనిపిస్తోంది. కేవలం రోజువారి తంతుగా ఆయా వార్డులను పర్యవేక్షించడం చేతులు దులుపుకోవడం తప్ప రోగులు పడుతున్న అవస్థలను తీర్చే అధికారులే కరువయ్యారు.

### మీటింగ్ నిర్వహించడం వదిలేయడం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సిబ్బందిపై పెత్తనం చలాయించేందుకు అధికారులు రోజువారీగా మీటింగ్లను ఏర్పాటు చేయడం వారికి హితబోధ చేయడం వదిలేయడం తప్ప రోగుల పక్షాన వారికి అండగా నిలుద్దాం అనే కనీస వ్యవహారాన్ని కూడా నడిపించకుండా అత్యంత దయనీయంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సేవలు మృగ్యంగా మారాయి. అధికారులు ఉదయం వార్డులలో తనిఖీలు చేయడం సాయంత్రానికి గాలికి వదిలేయడం వారికి నిత్య కృత్యంగా మారాయి.

దీంతో కిందిస్థాయి సిబ్బంది నుంచి పై స్థాయి అధికార యంత్రాంగం వరకు వారికి తగ్గట్టుగా వైద్యులు కూడా కనీసం విధులు నిర్వహించకుండా ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తమ పనితీరును మార్చుకొని రోగులకు సహాయకులుగా మారుతారని కోరుతున్నారు.

# దేవరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల పరిధిలోని నాగేపల్లి గ్రామంలో జరిగిన కొల్హాపూరమ్మ దేవరలో బుధవారం ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత రెండు రోజులుగా నాగేపల్లి గ్రామం నందు ఊరిదేవర పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. గ్రామంలో ఏ ఇంట చూసిన కొల్లాపురం దేవతకు పొట్టేలు బలి నైవేద్యంగా వారి వారి ఇంటి బంధువులను పెద్ద సంఖ్యలో తీసుకొని దేవర సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళ బుధవారం రెండు రోజులు ఆ గ్రామము అంతా వేలాది మంది ప్రజలతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, వాలం వెంకటేశులు, వన్నూరు స్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సత్యసాయి జిల్లా డీఎంహెచ్వో ఫైరోజ్ బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను తనిఖీ చేశారు, ఎల్లుండి కమిషనర్ వస్తుండడంతో వచ్చినట్లు సమాచారం, డీఎంహెచ్ఓ వెంట శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్స్ రామకృష్ణ, తేజస్విని, పిహెచ్ సిబ్బంది ఉన్నారు.



### శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో

# ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణంలో వున్న శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల లో మహా యోగి వేమన జయంతి వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి, ఎన్. ఆర్. ఎమ్ విభాగదిపతి డాక్టర్.టీ. టీన్. శివానంద హాజరయ్యారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి, డాక్టర్. పవిత్ర, డాక్టర్. నాగిరెడ్డి, ప్రీతీ వీరంతా మాట్లాడుతూ.. యోగివేమన కడప జిల్లాలో గండికోట ప్రాంతం దగ్గర వున్న ఒక మారుమూల పల్లెలో 1652 వ సంవత్సరములో జన్మించారు. వేమన 17 వ శతాబ్దానికి చెందినప్పటికి తన కాలానికి దక్షిణ భారతదేశంలోనే విశిష్టమైన కవిగా, గొప్ప సంఘ సంస్కర్తగా ప్రజాదరణ పొందిన కవిగా చెప్పవచ్చు. వేమన పద్య స్వభావంని చూస్తే ఒక సాధారణ సమస్య మొదటి పాదంలో చెప్తాడని రెండవ పాదంలో ఆ పాదానికి హేతువు ఏమిటో చెప్పారని వీరంతా విద్యార్థిని విద్యార్థులకి తెలియజేశారు. అంతేగాక నాటి సామాజిక దూరచారాలమీద వేమన పద్యాలు మార్పులు కలిగించాయన్నారు. యోగివేమన పేరుతో అనంతపురం జిల్లాలో యోగివేమన జలాశయం,కడప జిల్లాలో యోగివేమన విశ్వావిద్యాలయము వెలిశాయి అని విద్యార్థిని విద్యార్థులకి తెలియజేశారు. మరుగున పడిన వేమనను బ్రౌన్ వెలుగులోకి తీసుకొని రావడమే కాక ఆ పద్యాలను ఆంగ్లంలోకి అనువాదించి వేమనను విశ్వకవి చేశారన్నారు. వేమన ఆశించిన నవసమాజం మన లక్ష్యం కావాలని దానికోసం మనమంతా పూనుకోవాలన్నారు.

# ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరవ పాల్ సారథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా అసోసియేషన్ కృషి చేస్తుందని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి షఫీ తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ను రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావని చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ తరపున వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధులను సమన్వయం చేసుకొని ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తమ వంతు కార్యాచరణ తో ముందుకు వెళ్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ వి నాగ రంగయ్య, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గౌస్ పీర్, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఎల్టి రాణి ఎస్టర్, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, స్టాఫ్నర్స్ జినాతున్నిసా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పూలకుంట పెద్దన్న మృతి



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని కమ్మూరు గ్రామానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పూలకుంట పెద్దన్న మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో అనంతపురం గవెర్నమెంట్ హాస్పిటల్లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కమ్మూరు గ్రామ సర్పంచ్ చిన్న రంగా రెడ్డి పెద్దన్న కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండలంలోని తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్దన్న భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బంధుమిత్రుల ఆధ్వర్యంలో అంతిమ కార్యక్రమం నిర్వహించారు.

# ఉచితపశు ఆరోగ్య శిబిరాలు.. గోమార్ల మందు పిచికారి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం ,గంగవరం గ్రామాల్లో బుధవా రం పశువైద్య సిబ్బంది ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిం చారు. నరసాపురం పశువైద్య శిబిరాన్ని కళ్యాణదుర్గం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీనివాస గుప్త తనిఖీ చేశారు. పశు వైద్య సిబ్బంది గోమార్ల( పిడుదులు మరియు పేన్లు) సమస్యతో బాధపడుతున్న పశువులకు అమిత్ రాజ్ అనే గోమార్ల మందు స్ప్రే చేశారు. బుధవారం రెండు గ్రామాల్లో కలిపి సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-245, చికిత్స చేసిన గుడ్డుమూత పశువుల సంఖ్య-37, కృత్రిమ గర్భధారణ చేసిన పశువుల సంఖ్య-12, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-29, నట్టల నివారణ మందులు తాపిన పెద్ద పశువుల సంఖ్య-972, దూడల సంఖ్య-67, గొర్రెలు మరియు మేకల సంఖ్య-309, వ్యాధి నివారణ టీకాలు వేసిన జీవాల సంఖ్య-885, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-141. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ రమేష్ మరియు స్రవంతి, టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, పశువైద్య సిబ్బంది మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, రవితేజ, వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ, పశు సంపద కలిగిన రైతులు పాల్గొన్నారు.


# CHANGE OF NAME

I, **MOPURI LOKANATH REDDY** (Old Name), Aadhar No. 9860 4737 4606, Cell No. 7330876535, S/o **MOPURI ADI NARAYANA REDDY,** R/o Door No.2-127A, Chinnakkagari Palli, Veparalla Village, Kurumamidi Post, Gandlapenta Mandal, Sri Satya Sai Dist., A.P. PIN -515521. I hereby declare that, I have changed my name as **MOPURI LOKANATHA REDDY** (New Name) S/o **MOPURI ADI NARAYANA REDDY.**

విద్యుత్ శాఖలో తీవ్రమవుతున్న అవినీతి అక్రమాల ఆరోపణల నేపథ్యంలో మైండ్ గేమ్ మొదలైందని ఆ శాఖ వర్గాలే బాహాటంగా అంటున్నాయి. అందుకు ఊతం ఇచ్చే విధంగా తాజాగా తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజీ బదిలీ వ్యవహారం ఉండడం గమనార్హం.




# విద్యుత్ శాఖలో మైండ్ గేమ్..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి




## విచారణ చర్యలు తప్పించేందుకే బదిలీలలు..?

**ఎస్ఏఓ, ఏవోల మధ్య వాగ్వివాదం అంటూ డ్రామా...**

**రెండు దశాబ్దాలుగా అనంత సర్కిల్లోనే తిష్ట వేసిన బాలాజీని వాగ్వివాదం అనే సిల్లీ కాజ్‌తో బదిలీ చేశారా..**

**ట్రాన్స్ఫర్ అయినంత మాత్రాన ఫోన్ పే అక్రమ వసూళ్ల ట్రాన్సాక్షన్స్ మారిపోతాయా...?**

**వాటర్ బాయ్ టు థాయిలాండ్..**

ఓ చిరు ఉద్యోగిగా విద్యుత్ శాఖలో ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ ఉద్యోగి ఎవరు ఊహించని విధంగా అనతి కాలంలోనే ఎస్ ఏ ఓ స్థాయికి ఏ విధంగా వచ్చారు..? ఏమిటో ఆ మర్మం. ఆయన పాస్పోర్ట్ పై వెళ్లొచ్చిన విదేశాల టూర్లు కూడా ప్రస్తుతం వివాదాస్పదమవుతున్నాయి. మరి ఆ వివరాలు ఏంటో మరో కథనంలో తెలుసుకుందాం.

### విచారణ చర్యలు తప్పించేందుకే బదిలీ..?

అనంతపురం విద్యుత్ సర్కిల్ లో లెక్కకు మిక్కిలి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజీ ది పైరవీలు చేయడంలో... ప్రలోభాలు పెట్టడంలో అందవేసిన చేయి అంటుంటారు. ఇదే క్రమంలో గతంలో తిరుపతి కేంద్ర కార్యాలయ వర్గాలు విచారణ చేసిన క్రమంలో కాళ్ల బేరానికి దిగజారి చర్యలు లేకుండా చేసుకున్నారన్నది బహిరంగ సత్యం. ఇటీవల కూడా ఇంటా బయట ఎస్ఏఓ వ్యవహారం మరోసారి రచ్చ కావడంతో ఇంతకాలం కాపు కాస్తూ వచ్చిన పై అధికారులు చేతులెత్తేసే పరిస్థితి వచ్చింది. అందుకు తోడు పత్రికల్లో కూడా కథనాలు రావడం అగ్నికి ఆజ్యం పోసినట్టు అయింది. దీంతో బదిలీపై వెళ్తావా.. లేక విచారణ ఎదుర్కొంటావా.. అని అధికారులు స్పష్టంగా చెప్పినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ క్రమంలోనే ఆకస్మికంగా బాలాజీని బదిలీ చేస్తున్నట్లు పై అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు.

### ఎస్ఏఓ, ఏఓల మధ్య వాగ్వివాదం అంటూ సిల్లీ డ్రామా..

హైదరాబాద్ విద్యుత్ సౌదా నుండి బదిలీ వేటుపై అనంతపురం విద్యుత్ సర్కిల్ కి గత రెండు దశాబ్దాల క్రితం వచ్చిన బాలాజీ ఇక్కడ ఏవో ఎక్స్పెండిచర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రతి బిల్లుకు 15 శాతానికి తగ్గకుండా పర్సెంటేజీలు వసూలు చేయడంతో పాటు ఏ ఫైలు కదలాలన్న అమ్యామ్యాలు ఇవ్వాల్సిందే అన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. అంతేకాదు సుమ ఒక యువ ఇంజనీర్, మరో ఉద్యోగి మరణం వెనక కూడా ఇతనికి పరోక్ష సంబంధం ఉందని, విచారణ చేసి తీరాలని అప్పట్లో తీవ్రమైన డిమాండ్ కూడా వ్యక్తం అయింది. ఎన్నో అవినీతి ఆరోపణలు, మరెన్నో వివాదాస్పద వ్యవహారాలలో తన లాబీయింగ్ తో సునాయాసంగా బయటపడ్డ ప్రస్తుత ఎస్ ఏ ఓ బాలాజీ ఇప్పుడు తన కిందిస్థాయి ఏవో తో జరిగిన వాగ్వివాదం కారణంగా బదిలీపై వెళ్తున్నారంటే నమ్మే మాటలా..? అబద్ధమాడిన అతికినట్టు ఉండాలని అంటారు పెద్దలు. కనీసం ఆ నానుడిని కూడా మరిచినట్టున్నారు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు.

### ట్రాన్స్ఫర్ అయినంత మాత్రాన ఫోన్ పే అక్రమ ట్రాన్సాక్షన్స్ మారిపోతాయా..?

బదిలీ పేరిట బాలాజీ వెళ్లిపోయినంత మాత్రాన అతని హయాంలో జరిగిన అవినీతి మాసిపోతుందా..? డిజిటల్ రూపంలో బరితెగించి మరీ ఫోన్ పే ద్వారా జరిగిన ట్రాన్సాక్షన్స్ పై ఉన్నతాధికారులు విచారణ చేస్తే ఆయన అవినీతి సగానికి పైగా బయటపడుతుందని సొంత శాఖ వర్గాలే చెబుతున్నా.. ఎందుకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు.. తిరుపతి కేంద్ర కార్యాలయ అధికారులు పెడచెవిన పెడుతున్నారో తెలియాల్సి ఉంది.

---

**ఒక నాయకుడు జనంలోంచి పుడతాడు... ఇంకో నాయకుడు అణిచివేత నుంచి పుడతాడు.. మరో నాయకుడు పీడిత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్రాలు అందించాలన్న లక్ష్యంతో పుడుతాడు.. కానీ రాయలసీమలో ఒక నాయకుడు మాత్రం ఈ పరిస్థితులన్నింటి నుంచి పుట్టాడు. ఆయన అస్తమించి రెండు దశాబ్ధాలైనా ఇప్పటికీ ప్రజల గుండెల్లో ధ్వనిస్తున్న నాయకుడే పరిటాల రవీంద్ర. పరిటాల రవి అన్నది కేవలం పేరు మాత్రమే కాదు.. ఆ పేరు ప్రజాకంటకులకు వణుకు తెప్పించేది.. పీడిత ప్రజల గుండెల్లో ధైర్యం నింపేది.. పేదప్రజల కన్నీరు తుడిచేది.. అణగారిన వర్గాలకు అండగా నిలిచేది.. ఆ పేరుకు మతం లేదు, ప్రాంతం లేదు, శత్రువులకు తుది శ్వాస వరకు నిద్రలేకుండా చేసిన పేరు అది..**



# అస్తమించని సూర్యుడు రవన్న

- రాయలసీమలో 47ఏళ్ల పాటు వెలుగునిచ్చిన నిప్పుకణిక
- కమ్యూనిస్టు పోరాటాల నుంచి ప్రజానేత వరకు ప్రస్థానం
- శత్రువులకు సింహస్వప్నం... బడుగులకు ఆరాధ్య దైవం
- ఫ్యాక్షనిజాన్ని అంతమొందించి.. శాంతి కుసుమాలు పూయించిన నేత
- 20ఏళ్లైనా తరగని అభిమానం.. చెరగని ముద్ర వేసుకున్న పరిటాల రవీంద్రుడు

రామగిరి, మేజర్ న్యూస్:

### కమ్యూనిస్టు పోరాటాల నుంచి ప్రజా నేత వరకు ప్రస్థానం

భూస్వాములు, ఫ్యాక్షనిస్టులు పరిటాల రవీంద్ర మీద దృష్టిని సారిస్తే.. తిరగబడి వెంటాడే వాడు వచ్చాడని వారు ఊహించలేకపోయారు. ఓవైపు పీపుల్స్ వార్ ఉద్యమంలో కీలకంగా మారిన పరిటాల రవి. భూస్వాములు, ఫ్యాక్షనిస్టుల ఏరివేత మొదలు పెట్టారు. ఎవరైనా ప్రజల జోలికి రావాలంటే భయపడేలా చేశారు. రాజకీయ ఆధిపత్యం కోసం హత్యలు, దాడులతో ఒక భయానక పరిస్థితులున్న సమయంలో

**ఎవరూ ఊహించని ఉద్యమ కెరటం**

అది 1958 ఆగష్టు 30.. ఆ రోజు ఈ ప్రాంతంలో ఒక నిప్పుకణిక పుడుతుందని.. భూస్వాములు, పెత్తందార్లను ఎదిరించే ఒక ఆయుధం పుడుతుందని.. ఇక్కడ ప్రజలకు అండగా నిలబడే ఒక ధైర్యం పుడుతుందని ఎవరూ ఊహించలేదు. తండ్రి చనిపోయేనాటికి పరిటాల రవీంద్ర వయసు 15 సంవత్సరాలు. ఎటు చూసినా నలువైపుల అలజడి.

ఎన్టీఆర్ పరిటాల రవిని రాజకీయాల్లోకి ఆహ్వానించారు. అప్పటికే ప్రజల గుండెల్లో బలమైన ముద్ర వేసుకున్న పరిటాల రవిని భారీ మెజార్టీతో గెలిపించారు. అంతే కాదు పరిటాల రవికి ప్రజల్లో ఉన్న అభిమానం, ఆయన నాయకత్వం చూసి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో కార్మిక శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు.

### పోరాటాలే కాదు.. ప్రజా సేవ కూడా

ఓవైపు రాజకీయంగా బలమైన నాయకుడిగా ఎదగడమే కాకుండా.. శత్రువర్గాన్ని లేకుండా చేసుకున్నారు. కేవలం రాజకీయాల ద్వారానే ప్రజా సేవ కాదని సొంతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. పంటలు పండక, కరవుతో అల్లాడుతున్న సమయంలో పేదింట్లో వివాహాలన్నది భారంగా మారింది. తమ ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేయలేక ఆత్మహత్యలు కూడా జరిగాయి. ఈ పరిస్థితిని గమనించి.. ఆ రోజుల్లోనే దాదాపు రెండున్నర లక్షలమంది జనం సమక్షంలో 550 జంటలకు సామూహిక వివాహాలు జరిపించాడు. 2004 ఫిబ్రవరిలో 1116 జంటలకు వివాహాలు చేయించాడు. రవి చేపట్టిన సేవా కార్యక్రమాలు జిల్లాలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాయి.

### ఆగింది రవి గుండె మాత్రమే.. ఆయన ఆశయం కాదు

సీమ నేలపై బడుగు బలహీన వర్గాల కోసం గర్జించిన నేత పరిటాల రవి... పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించాలన్న తపనతో తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారు. ఫ్యాక్షన్ నిర్మూలన కోసం రాజీ లేని పోరు సాగించి, ఆ ఆశయ సాధనలోనే బలైపోయినా ఆయన ఆశయాలు మాత్రం కొనసాగుతున్నాయి. ఓవైపు పిల్లల బాధ్యత ఇంకో వైపు రాజకీయాలతో సునీతమ్మ రాటుదేలిపోయారు. పరిటాల కోటను చెక్కు చెదరనివ్వకుండా కాపాడారు. రవి చేపట్టిన ఉచిత వివాహాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ.. రవి పేరు పదిలంగా ఉంచుతున్నారు. ప్రతి ఏటా వర్ధంతి రోజున వేలాది మంది జనం సమక్షంలో రవి ఘాట్ వద్ద మీ ఆశయాలు కొనసాగిస్తామని ప్రమాణం చేస్తూ తల్లీ కొడుకులు ఈ ప్రాంతానికి అండగా నిలుస్తున్నారు.

### ప్రాణాలు తీస్తారని తెలిసినా.. వెనకడుగు వేయని ధైర్యం అది

2005 జనవరి 24వ తేదీ... అనంతపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయం. ఎంతో మంది నాయకులతో కార్యాలయం సందడిగా ఉంది. పార్టీ మీటింగ్ అయ్యాక ఆయన అడుగు బయటపెట్టారు. అంతే బుల్లెట్ల వర్షం ఆయన పై దాడి చేసింది. బాంబులు పడ్డాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే.. పరిటాల రవి రక్తపు మడుగులో కింద పడ్డాడు. పిడుగుపాటు వంటి ఈ వార్తతో ఆంధ్ర రాష్ట్రం భగ్గుమంది. చివరి క్షణం వరకు ప్రజల అభిమానమే ఊపిరిగా భావించిన పరిటాల రవి మరణాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపో యారు. ఆ నాటి నుంచి ఈ నాటి వరకు అస్తమించని రవిగానే పరిటాలను చూస్తున్నారు. ఆయన మరణించి.. 20ఏళ్లైనా చెక్కుచెదరని అభిమానంతో వెంకటాపురంలో ఆయన ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పిస్తున్నారు.





# వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనే ధ్యేయం

## - మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

## - ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్– స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా వెల్నెస్ క్లినిక్ (ప్రివెంటివ్ క్లినిక్) ను ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు సర్వజన ఆసుపత్రి ఆవరణములో డి ఇ ఐ సి భవనము నందు ప్రారంభించారు. ఈ వెల్నెస్ క్లినిక్ ను సామాజిక వైద్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మరియు సూపరిండెంట్ గారు మాట్లాడుతూ ఈ వెల్నెస్ క్లినిక్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన మధుమేహం,రక్తపోటు వంటి వాటిని నివారించడానికి తీసుకువలసిన జాగ్రత్తలను, ఆహార నియమాలను, శారీరక శ్రమ సూచనలను,సలహాలను అందించ దానికి దోహద పడతాయని ఈ కార్యక్రమానికి సామాజిక వైద్యశాస్త్ర విభాగం అధినేత డాక్టర్ మధు గారు,అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ ఆది నటేష్ ఆర్ఎంవో,డిప్యూటీ ఆర్ఎంవో,వైస్ ప్రిన్సిపాల్ లు, సామాజిక వైద్యశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు,పోస్ట్ గ్రాడ్యుయేట్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# బదిలీపై వెళుతున్న ధర్మవరం డిఎస్పిని సన్మానించిన ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం డిఎస్పీగా పని చేసిన శ్రీనివాసులు బదిలీ పై వెళ్తుండడంతో బుధవారం జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇటీవలే డిఎస్పీల బదిలీలలో భాగంగా ధర్మవరం డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ధర్మవరం సబ్ డివిజన్లో శాంతి భద్రతలు పరిరక్షించడంలో డిఎస్పి తీసుకున్న చొరవ మంచి ఫలితాలను ఇచ్చాయన్నారు. ఉద్యోగులు బదిలీలు సర్వ సాధారణమేనని బదిలీపై వెళుతున్న డిఎస్పి చక్కగా పనిచేసి మరింత మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ధర్మవరం నూతన డిఎస్పి హేమంత్ కుమార్, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐలు వలి, మహేష్, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ ంది పాల్గొన్నారు.

# ప్రజల మనిషి ఎంబీవి రమణారెడ్డికి అంతిమ వీడ్కోలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో హఠాత్తుగా మృతి చెందిన ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కోర్ కమిటీ నాయకులు ఎంబీవీ. రమణారెడ్డి అంత్యక్రియలు బుధవారం తనకల్లు మండలంలోని అతని స్వగ్రామంలో గద్దివారిపల్లెలో నిర్వహించారు. ప్రజా స్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు, ప్రజల అశ్రునయనాల మధ్య ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ .శంకర్ గౌడ్ మాట్లాడుతూ రమణారెడ్డి ఆర్టీసీలో 30 సంవత్సరాల పాటు ఎంప్లాయిస్ యూనియన్లో వివిధ స్థాయిలలో సమర్థవంతంగా కార్మిక ఉద్యమాలను నడిపారని, ఆయన నిస్వార్థ సేవలతో యూనియన్ ను బలోపేతం చేసిన నాయకుడని, ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్, కోశాధికారి టీవీ రెడ్డి ,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు టి. నబి రసూల్, కార్మిక నాయకులు ఆర్ఎస్ రెడ్డి, కృష్ణయ్య , యాకుబ్ ఖాన్, సన్నిహితులు డాక్టర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలలో పాల్గొన్న ఎమ్మెల్యే



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి తూట్రాలపల్లి నగరూరు తదితర గ్రామాలలో బుధవారం తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత రెడ్డి ప్రజలతో గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తూట్రాలపల్లి సర్పంచ్ సంజీవ రాయుడు పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 'నేటి దినపత్రిక సూర్య' వాస్తవాలకు ప్రతిరూపం

## - సూర్య నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ, ఎంపీడీఓ, ప్రజా ప్రతినిధులు

**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య 2025 నూతన క్యాలెండర్లను సూర్య రిపోర్టర్ రాము యాదవ్ ఆధ్వర్యంలో మండల ఎంపీపీ బుసగాని నాగేశ్వరరావు యాదవ్,ఎంపీడీఓ గంగావతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నది ఉన్నట్లుగా వాస్తవాలకు ప్రతిరూపంగా నిలుస్తున్న నేటి దినపత్రిక సూర్య దిన దినాభివృద్ధి చెంది ప్రజలకు ప్రభుత్వంనకు మధ్య వారధిగా నిలవడం గొప్ప విషయమని తెలియజేశారు. పత్రికా రంగంలో నేటి దినపత్రిక సూర్యకు పాఠకుల మదిలో ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలుస్తూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సూర్య పత్రిక యాజమాన్యానికి, బియం అండ్ బ్యూరో లక్ష్మినారాయణకు,పత్రిక విలేకరులకు,సిబ్బందికి



వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన్, రికార్డ్ అసిస్టెంట్ నూర్ మొహమ్మద్, ఎంపీటీసీలు గొల్లపల్లి శంకర్, రాజారెడ్డి, మల్లేశ్వరయ్య, సర్పంచులు రామ్మోహన్ రెడ్డి, రామాంజినేయులు, మన్నీల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న శివక్రిష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్

**నార్పల,మేజర్ న్యూస్ :** పొట్ట చేత పట్టుకుని బ్రతకడానికి వచ్చి దురదృష్ట కరంగా సర్వం కోల్పోయి దిక్కు తోచని స్థితిలో వున్న ఓ నిరుపేద కుటుంబానికి శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివకృష్ణ చౌదరి అండగా నిలిచారు. తెలిసిన వెంటనే తాను అండగా వుంటానని మాటలతో సరిపెట్టకుండా ఆ నిరుపేద కుటుంబానికి వెను వెంటనే 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాలోకి వస్తే బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంకు చెందిన కొంతమంది వలస వ్యాపారులు 8 మంది తమ వ్యాపారం కోసం మంగళవారం రాత్రి నార్పల గ్రామానికి వచ్చి శివాలయం వద్ద తమ ఆటోతో పాటు జీవనధారమైన స్టీల్ సామాన్లను ఒకచోట పెట్టి నిద్రించడం జరిగింది. అర్ధరాత్రి సమయంలో ఆటో నుండి మంటలు చెలరేగడంతో వారు ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచారు. అప్పటికే వారి జీవనధారమైన స్టీల్ సామాన్లు, ఆటో పూర్తిగా ఆ మంటల్లో దగ్నం కావడం జరిగింది. వ్యాపారం కోసం అప్పుగా తెచ్చిన సామాన్లు, ఆటో కాలిపోవడంతో బాధితులు ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో అర్ధనాదాలతో గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ



శివకృష్ణచౌదరి వెంటనే స్పందించి తక్షణ సహాయంగా 10వేల రూపాయలు వారి ట్రస్ట్ బృందం ద్వారా బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనసున్న దాతలు స్పందించి మీ వంతుగా మీకు తోచిన సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించి ఆదుకోవాలని తెలియజేశారు. నార్పల తిక్కయ్య స్వామి ఆశ్రమంలో బాధితులను కలిసి స్వయంగా సహాయం చేయదలిచిన వారు చేయాలని కోరారు. ఫోన్ పే ద్వారా సహాయం అందించాలనుకున్న వారు 9490200734 చింతా రామకృష్ణ కు పంపగలరని బాధితులు విజప్తి చేశారు.

# రెడ్స్ సంస్థ కృషి అభినందనీయం.. ఆర్డీవో



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రెడ్స్ సంస్థ గత 15 సంవత్సరాల గా బీడు గా ఉన్న భూమిని సాగు లోకి తీసుకురావడానికి చేస్తున్న కృషి ప్రయత్నం ప్రశంస నీయమని కదిరి ఆర్డీవో ఎన్ఎస్ఎస్ శర్మ అన్నారు. బుధవారం కదిరి మండలం ఎగువపల్లి పంచాయతీ లో నీటి యాజమాన్యం ప్రకృతి వ్యవసాయం, బీడు భూముల అభివృద్ధి కార్యక్రమాన్ని ఆర్డీవో పరిశీలించారు. ఆర్టీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కావాలంటే గ్రామస్తులందరూ ఐక్యమత్యంగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రెడ్స్ సంస్థ అధ్యక్షురాలు మాట్లాడుతూ రాయలసీమలో నీటి యాజమాన్యం అనే కార్యక్రమంలో భాగంగా ఎగువపల్లి పంచాయతీలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉత్తప్ప, అరుణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవా హోమ్‌కు నిత్యవసర సరుకుల వితరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని షిరిడి సాయి అన్నవితరణ ట్రస్ట్, అనంతపురం శాఖ గత పది సంవత్సరాలుగా ప్రతిరోజు సర్వజన ఆస్పత్రి వద్ద అనేకమంది అన్నార్తులకు ఆకలి బాధలు తీరుస్తూ సేవలను అందిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగానే బుధవారం ఆజాద్ నగర్‌లోని ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్‌లోని వృద్ధులు, నిరాశ్రయులైన మహిళలు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉచిత వసతి భోజనం సేవలను రూ. 15,000 విలువ చేసే నిత్యవసర సరుకులను ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్ లకు అందజేశారు. కార్యక్రమంలో షిరిడి సాయి సేవ అన్న వితరణ సభ్యులు చెక్క సుబ్రహ్మణ్యం, మురారి ,సదాశివ,పరచూరి జగన్నాథ గుప్త లు పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలను కలిసిన వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

**మడకశిర, మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ రీజినల్ కోఆర్డినేటర్ పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి,వైస్సార్సీపీ మాజీ మంత్రి మరియు ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి ని బుధవారం వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి వారి స్వగ్రామం అయిన సదుం మండలం ఎర్రాతివారిపల్లి లో ఆయన వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో భాగంగాఎంపీ మిథున్ రెడ్డి మరియు ఎమ్మెల్యే పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి తొలుతగా ఆయన శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధిగా తనను ఎన్నుకున్నందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధిగా వైస్సార్సీపీ పార్టీ అవకాశం కల్పించిన వెంటనే విశాఖ ఉక్కు కర్మాగారం పై స్పందించిన తీరు పట్ల అభినందనలు తెలిపారన్నారు. వైస్సార్సీపీ పార్టీ బలోపేతం , పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన వారిని కోరారు.





# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**- మంత్రి సవితమ్మ**



**రొద్దం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. బుధవారం రొద్దం మండలంలోని శాపురం వద్ద గోపాల స్వామి గుడికి వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న సిసి రోడ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం కంబాలపల్లి గ్రామంలో రూ.80లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, స్మశానానికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో రోడ్డు కల్వర్టు సమస్యలను పరిష్కరించినందుకు గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏ గ్రామంలో కూడా అభివృద్ధి అన్నది కనిపించలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే గ్రామాలకు మహర్దశ వచ్చిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లకు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాధవ నాయుడు, టైలర్ ఆంజనేయులు, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల రవీంద్ర వర్ధంతిని విజయవంతం చేద్దాం

**-టిడిపి నాయకులు పిలుపు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంనియోజకవర్గంలో 1989–1994 మద్యకాలంలో సామాన్యులు జీవించే పరిస్థితులు లేకపోవడంతోపాటు మహిళలు కూడా స్వేచ్ఛగా బయటకు వచ్చే పరిస్థితులు కూడాలేవని ఆ సమయంలో పరిటాల రవీంద్ర వల్లే ధర్మవరం ప్రశాంత వాతావరణం నెలకొందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బుధవారం వారు మాట్లాడుతూ.... స్వర్గీయ పరిటాలరవీంద్ర వర్ధం తిని ఈనెల 24న ఘనంగా నిర్వహించుకుందామన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తరలిరావాలన్నారు. 1994కు ముందు ధర్మవరం పట్టణంతోపాటు నియోజకవర్గంలో భయాందోళనకర పరిస్థితులు ఉండేవని, 1994తరువాత పరిటాలరవీంద్ర ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపి శాంతికుసుమాలు విరభూయించి శాంతిభద్రతలను కల్పించిన మహనీయ డన్నారు. అలాంటి వ్యక్తి వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చి పలు సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, జడ్పీ మాజీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిసేసుధాకర్, చింతలపల్లి మహేశ్ చౌదరి,మద్దిలేటి, నాగూర్ హుస్సేన్, పణికుమార్,పురుషోత్తంగౌడ్, పోతుకుంట లక్ష్మన్న, చింతపులుసు పెద్దన్న, జింకల రాజన్న, వరదరాజులు,బొట్టుకిష్ట, చిన్నూర్ విజయ్ చౌదరి, అత్తర్ రహీం, చట్టా లక్ష్మీనారాయణ, రామకృష్ణ,శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ

## పరిహారం పంపిణీపై విజిలెన్స్ విచారణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల కోసం గోరంట్ల పట్టణ వాసులకు సేకరించిన భూ సేకరణ పరిహారం పంపిణీపై విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసులు బృందం బుధవారం విచారణ చేపట్టింది. పట్టణ పేద ప్రజలకు ఇంటి స్థలం, ఇళ్ల నిర్మాణాల కోసం పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని కదిరి ప్రధాన రహదారి గౌనివారిపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలోని మారెమ్మ దేవాలయం సమీపంలో మూడు (లే అవుట్) కాలనీల కోసం వివిధ రైతులకు చెందిన 18.81 ఎకరాల భూ సేకరణ చేపట్టారు. ఇందుకు గాను రూ.3కోట్ల,76లక్షల,20వేలు రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. ఇక మిగిలిన మల్లాపల్లి, యమకులగుట్ల పల్లి రోడ్డులోని జగనన్న కాలనీల కోసం ముందే భూసేకరణ చేసి పరిహారం అందించారు. దీనిపై విజిలెన్స్ అధికారుల బృందం విచారణ చేట్టింది. గౌనివారిపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలోని భూములు అప్పగించిన రైతులకు రెవిన్యూ కార్యాలయానికి పిలిపించి విచారణ చేపట్టారు. రైతుల బ్యాంకు ఖాతాలను పరిశీలించారు. ఎంత భూమి ఇచ్చారు, ఎకరా ధర ఎంత, పూర్తి పరిహారం ఖాతాలో జమ చేశారా అంటూ రైతులను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు మధ్య దళారులకు, రాజకీయ నేతలకు ఏమైనా ఇచ్చారా అంటూ రైతులతో వాకబు చేశారు.

## బాధిత కుటుంబాల సభ్యులకు చెక్కుల పంపిణీ



**ధర్మవరం మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలో పనిచేస్తూ ఇటీవల రెండు పారిశుధ్యకార్మికుల కుటుంబసభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఎక్స్రేషియా చెక్కులను మున్సిపల్ కమిషనర్ ప్రమోద కుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్ అయూబ్ఖాన్లు బుధవారం అందజేశారు. ఈ మేరకు మ ఎన్సిపల్ కార్యాలయంలో మృతిచెందిన కుటుంబసభ్యులను పిలిపించి ఆ చెక్కులను అందజేశారు. అనంతరం సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ... పారిశుధ్యకార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ డీఈ వీరేశ్, అసిస్టెంట్ ఇంజనీర్ కళావతి, ఇంజనీరింగ్ కార్మికసంఘం నాయకులు ఓబుళపతి, లింగరాజు, జిల్లా అధ్యక్షులు బొగ్గునాగరాజు, నాయకులు అనిల్, దస్తగిరి,బాబు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** రోడ్డుభద్రతా నిబంధనలను ప్రతి డ్రైవర్ పాటించాలని టూటౌన్ సీఐ రెడ్డప్ప, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి సూచించారు. జాతీ య రోడ్డు భద్రతా వారోత్సవాలలోభాగంగా బుధవారం పట్టణంలోని ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్లకు వారు అవగాహన కల్పించారు. ప్రదానంగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనంనడపరాదని, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. లైసెన్స్ తప్పక ఉండాలన్నారు. సీటు బెల్టు ధరించి వాహనం నడ పాలన్నారు. ప్రతి స్కూల్బస్సుకు క్లీనర్ తప్పక ఉండాలన్నారు. రోడ్డు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు.

## జనసేన పార్టీలోకి 50కుటుంబాల చేరిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** మండలంలోని పోతుకుంట గ్రామానికి చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి సమక్షంలో బుధవారం జనసేనలోకి చేరారు. వీరందరికి ఆయన పార్టీ కండువాలు వేసి సాధా రంగా ఆహ్వానించారు. పోతుకుం టకు చెందిన లడ్డు ఆదినారాయణరెడ్డి, కడ్డీల వెంకటరామిరెడ్డి, సుబ్బిరెడ్డి, శ్రీనివాసులు, బుల్లె అశోక్ కుమార్, శివప్రసాద్, చంద్రశేఖర్, లింగమయ్య, గురుసాయి, రమణ తదితరులకు చిలకం మధు సమక్షం లో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... డిప్యూటి సీఎం పవన్కల్యాణ్ సిద్ధాంతాలను నచ్చి .పార్టీలోకి చేరినట్టు వారు పేర్కొన్నారు.పార్టీ బలో పేతానికి అందరు కృషిచేయాలని చిలకం మధు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు డిష్ రాజు , వెంకటరెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యాంకు మార్, నాయకులుబాస్కర్, తొండమాలరవి, కొటికి రామాంజి, బండ్లచం ద్రశేఖర్ పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్రుడి వర్ధంతిని జయప్రదం చేయండి

**. మండల టిడిపి నాయకులు**



**రామగిరి మేజర్ న్యూస్:** అస్తమించని రవీంద్రు డు..భౌతికం గా దూరమై 20,ఏళ్ళు అవుతున్నా నేటికీ ప్రజల గుండెల్లో మరపురాని వ్యక్తిగా సజీవంగా నిలిచిపోయిన మహొన్నత శక్తి...తరాలు మారినా తలచుకునే రీతిలో సాధించిన అభిమానం పరిటాల రవీంద్రుడి సొంతం అని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. 24వ తేదీన జరిగే పరిటాల రవీంద్ర వర్ధంతిని జయప్రదం చేయాలని అని వారు పిలుపునిచ్చారు... అలాగే రవీంద్రుడి వర్ధంతి ఈ నెల 24న వెంకటాపురంలో నివాళులర్పించడానికి తరలిరావాలని కోరుకుంటున్నాము అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డిపోతున్న, ఎంపీటీసీ శ్రీనివాసులు, జై చంద్ర నాయుడు గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ సీను, అక్కులప్ప, బ్రహ్మ, గంగిరెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వడ్లమూడి కృష్ణారావు జయంతి

**- నివాళులర్పించిన పరిటాల కుటుంబ సభ్యులు**



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల కుటుంబ సభ్యులు కీ శే వడ్లమూడి కృష్ణారావు జయంతి సందర్భంగా బుధవారం వెంకటాపురంలోని నివాసంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులతో కలసి అయన చిత్రపటానికి నివాళులు అర్పించి, స్మరించుకున్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రం ఆకస్మిక తనిఖీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోగిర ఆరోగ్య ఉప కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సోమశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. అక్కడికి వచ్చిన గర్భవతులు, బాలింత లకు ఆరోగ్య నియమాలను వివరించారు. కార్య క్రమంలో బేబీ రాణి, గిరినాథ్రావు, సూపర్వైజర్లు రవికుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వీరాభిమాని మృతి

**నివాళులర్పించిన మంత్రి**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని షిరిడి నగర్ నివాసుడైన సీని యర్ పార్టీ కార్యకర్త నిమ్మకాయల రామాంజనేయులు అనారోగ్యంతో బాధ పడుతూ అకస్మాత్తుగా చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షే మ చేనేత జౌలి శాఖ మంత్రి సవితమ్మ వారి ఇంటికి వెళ్లి భౌతికకాయనికి పార్టీ జెండా, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ధైర్యంగా ఉండండి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డివి ఆంజనేయులు, భాను కీర్తి, నేరగంటి చంద్ర, వెంకటేశులు, రామాంజనేయులు, కోతుల మూర్తి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని ప్రైవేట్ స్కూళ్ల బస్సు డ్రైవర్ అందరికీ జాతీయ రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై మల్లికార్జున్ రెడ్డి నిర్వహించారు. ఇందులో భాగంగా బస్సు డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని,మద్యం సేవించి బస్సు నడపరాదని, 18 సంవత్సరాల లోపు మైనర్లు బస్సు నడపరాదని, 60 సంవత్సరాలు పైబడిన వారు కూడా నడప రాదని, ఒడిసి టౌన్ లో అతివేగంగా బస్సు నడపరాదని, ప్రతి ఒక్కరు ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కలిగి ఉండాలని, ప్రతి బస్సులో ఎమర్జెన్సీ ఎగ్జిట్ కూడా ఉండాలని, ముఖ్యమైన కూడలిలో చాలా జాగ్రత్తగా బస్సు డ్రైవ్ చేయాలని, ప్రతి బస్సు గుడ్ కండిషన్ లో ఉండి ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఎలాంటి రోడ్డు ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని ఆర్డీఓకు సీపీఐ వినతి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు కు సీపీఐ నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను అందించా రు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర మాట్లాడుతూ నార్పల మండల కేంద్రంలో సర్వేనెంబర్ 196,197,11 లలో గత ప్రభుత్వంలో అనర్హులైన వారికి ఇంటి స్థలాలు కేటాయించారని వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలనీ కోరారు. అనర్హులకు తొలగించి అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు అందివ్వాలని ఆర్డీఓ కు విన్నవించారు.దీనిపై స్పందించిన ఆర్డీఓ కేశవ నాయుడు మాట్లాడుతూ సమస్యను పరిశీలించి అనర్హులైన వారిని తొలగించి అర్హులైన వారందరికి ఇంటి స్థలాలు అందిస్తామని హామినిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ సీనియర్ నాయకులు సుధాకర్ ,నాగరాజు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య, నారాయణప్ప,తిమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన



కదిరి, మేజర్ న్యూస్ : జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని వాల్మీకి హై స్కూల్ శ్రీ చైతన్య జైన్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు కదిరి పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ఆయా పాఠశాలలకు సంబంధించిన బస్సులు, మినీ వ్యాన్ రికార్డులను, బస్సులను పరిశీలించారు. పాఠశాలల యాజమాన్యం సమక్షం లో డ్రైవర్లు, హెల్పర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సీఐ నారాయణరెడ్డి మాట్లాడుతూ సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి బస్సులు నడపరాదని, ప్రతి బస్సు కండిషన్ ఫిట్నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని ఆదేశించారు. అతివేగం ప్రమాదకరం, వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఆదేశించారు. కార్యక్రమంలో వాల్మీకి పాఠశాల డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, డ్రైవర్లు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో జ్యోతుల ఉత్సవం

మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దిగువ అచ్చంపల్లి గ్రామం లో ప్రసిద్ధి చెందిన శ్రీరామ దేవస్థానం వద్ద బుధవారం వైభవంగా గ్రామ ప్రజలు జ్యోతుల ఉత్సవ కార్యక్రమం చేపట్టారు. ఉత్సవాలలో భాగంగా తొలు తగా గ్రామ ప్రజలు మరియు ఆలయ అర్చకులు కలిసి వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు.అనంతరం ఉత్సవాలలో భాగంగా గ్రామ మహిళలు స్వామి వారికి పెద్ద ఎత్తున జ్యోతులు మోస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామప్రజలు అన్నధాన కార్యక్రమం లో అక్కడకు వచ్చిన భక్తులకు స్వామి వారి అన్న ప్రసాదం వడ్డించారు.. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పి కొత్తపల్లి, పెదబల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వేరు శనగ, కంది పొలాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వేరుశనగ సాగు చేసిన రైతు సంఘ ఆది లక్ష్మమ్మ, భర్త సుబ్బారెడ్డి పొలాన్ని సందర్శించి వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ వేరు శనగ పంట ప్రస్తుతం పూత, ఊడగలు దిగే దశలో ( 45 – 60 రోజుల పంట కాలం ) ఉన్నందున రైతులందరూ తప్పని సరిగా ఎకరాకు 200 కిలోల జిప్సం ను చల్లి తవ్వకం జరపవలసిందిగా కోరారు. ప్రస్తుతం చీడపీడల సమస్య చూసుకుంటే రసం పీల్చే పురుగులు, పొగాకు లద్దె పురుగు, మొవ్వ కుళ్ళు తెగులు, కాండం కుళ్ళు తెగులు ఉధృతి ఎక్కువగా ఉండటం గమనించి తిమి, ఇందులో భాగంగా రసం పీల్చే పురుగులు నివారణకు ఇమిడాక్లోపిడ్ 0.4 మీ. లి / లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలి, లద్దె పురుగు నివారణకు తయోడిక్ కార్బ్ 200 గ్రాములు లేదా ఫ్లూ బెండమైడ్ 40 మీ.లి మందును 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని వివరించారు. కాండం కుళ్ళు, మొవ్వ కుళ్ళు తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2 మీ. లి / లీటర్ నీటికి, డై మిథోయేట్ 2 మీ. లి / లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవా లన్నారు. అలాగే కంది పంటలో రసం పీల్చే పురుగులు,



మారుకా మచ్చల పురుగు, కాయ తోలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడం జరిగింది . ఇందులో భాగంగా రసం పీల్చే పురుగుల నివారణకు తయాక్లోప్రిడ్ 1.5 మీ. లి / లీటర్ నీటికి, మారుకా మచ్చల పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజో యేట్ 0.4 గ్రాములు / లీటర్, అలాగే కాయ తొలుచు పురుగు నివారణకు స్పైనో సాడ్ 0.3 మీ. లి /నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని వివరించడం జరిగింది.వరి పంట నాటే రైతులు తప్పనిసరిగా కొనలు తుంచి నాటుకోవాలని, వరి లో ప్రతి రెండు మీటర్లకు 30 సెంటీ మీటర్లు కాలిబాటలు వదిలి నాటుకోవాలని తెలిపారు. రబి ఈ పంట నమోదు సంబంధించి పంట నమోదు, ఇకేవైసీ కూడా ఈనెల ఆఖరి లోపు సమీప రైతు సేవ కేంద్రంలో చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత మన అందరి బాధ్యత

### – ఎంవిఐ వరప్రసాద్



తనకల్లు, మేజర్ న్యూస్ : రహదారి భద్రత మన అందరి బాధ్యత అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాల నివారణకై మాసోత్సవ కార్యక్రమం ద్వారా వాహనదారులకు అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యాన్ని చేరాలన్నారు. వాహన దారులు కాలానుగుణంగా అంటే, పగటిపూట, రాత్రిపూట, వాతావరణ అనుకూలాలు బట్టి వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు. అనంతరం ఎస్సై గోపి మాట్లాడుతూ వాహనదారులు నిర్లక్ష్యం వదిలి రహదారి ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలన్నారు. నిబంధనలు పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ధనంజయ, వెంకటేష్, వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర వర్ధంతికి భారీగా తరలిరండి



తాడిమర్రి. మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలంలో ఏకపాదం పల్లి గ్రామంలో తెదేపా మండల కన్వీనర్ కూచి రాము బుధవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24 శుక్రవారం రోజున పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. నాయకులు. పరిటాల రవీంద్ర అభిమానులు .మండల ప్రజలు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి భారీగా తరలివచ్చి మొదటగా మండల కేంద్రంలో చావిడి వద్ద పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి ఘనంగా నిర్వహించుకుని ,పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి అందరూ కలిసి పరిటాల రవీంద్ర స్వగ్రామమైన వెంకటాపురంకు వెళ్లి పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమం పాల్గొని , అన్న ప్రసాదం స్వీకరించి అందరూ తిరిగి రావాలని ఈ సందర్భంగా కూచి రాము పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల లోని ప్రజలు నాయకులు తెదేపా కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## మాజీ మంత్రి పరిటాల రవి వర్ధంతికి తరలిరండి

### – కరణం ప్రభాకర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, దివంగత పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురంలో నిర్వహించే కార్యక్రమానికి టిడిపి శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరారు. 24న వెంకటాపురంలో నిర్వహించే వర్ధంతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై ఘన నివాళులు అందిద్దామన్నారు. 24వ తేదీ ఉదయం స్థానిక బస్సు షెల్టర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద పరిటాల రవీంద్రా చిత్రపటాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ శ్రేణులు ఐక్యంగా వెంకటా పురంకు తరలి వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ల బాబి, సునీల్, ప్రసాద్ నాయుడు, సోమ శేఖర్, కృష్ణ, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## 25 నుండి గురుకుల పాఠశాల దరఖాస్తులు ప్రారంభం..




రొళ్ల మేజర్ న్యూస్:గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి కొరకు చేరాలి అనునుకునే వారు జనవరి 25వ తేదీ నుండి దరఖాస్తులు ప్రారంభం అవుతున్నాయి కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## పశు ఆరోగ్య శిబిరాలు

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలంలోని గొడ్డు వెలగల, వేపరాల గ్రామాలలో బుధవారం పశు ఆరోగ్య శిబిరాలను పశు వైద్యాధికారి చెన్నకేశవులు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా 296 ఆవు లకు , 620 గొర్రెలకు నట్టల నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారి తెలిపారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది గంగాధర్, లక్ష్మి రెడ్డి, జగదీష్, సాయి,గౌతమి, మానస, నారాయణ స్వామి పాల్గొన్నారు .



# సబ్ స్టేషన్ల నిర్మాణంతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

## – ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



హిందూపురం మేజర్ న్యూస్: నియోజకవర్గం లో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్లో తో విద్యుత్ సమస్య పరిష్కారానికి మార్గం చూపుతుంద ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ పరిధిలోని గొల్లపురం,కిరికెర, గ్రామాలలో, మున్సిపల్ పరిధిలోని మోతుకపల్లి లో బుధవారం నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భూమి పూజ చేశారు. వేదమంత్రాలతో భూమి పూజ గావించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నూతన విద్యుత్ సంస్కరణాలు తీసుకురావడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నివాస ప్రాంతాలకు,వ్యవసాయ రైతులకు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్తు తో పాటు సబ్సిడీలు కూడా అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల లో కనీస మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్య త ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పూలమాలలు వేసి శాలువా లు కప్పి సన్మానం చేశారు. గొల్లపురం గ్రామంలో టిడిపి నాయకులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు గజమాల తో సత్కరించి జై బాలయ్య జై జై బాలయ్య అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మాజీ జెడ్పిటిసి కే ఆదినారాయణప్ప, సర్పంచులు మల్లప్ప , మూర్తి, కిరికెర మాజీ సర్పంచ్ రాము, గొల్లపురం టిడిపి నాయకులు ఈ సదాశివ, సోమశేఖర్,తిమ్మప్ప, హెచ్ నరసింహులు , కేకే శివ, సురేష్, రంగధామప్ప, శ్రీరాములు, పి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల ప్రణాళికలను సిద్ధం చేయండి – ఎంపీడీవో



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్, అర్బన్ గ్రామ పంచాయితీల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిధుల విడుదల కోసం అన్ని గ్రామ పంచాయితీల్లో చేయపట్టబోయే అభివృద్ధి పనుల ప్రణాళికలను సిద్ధం చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పంచాయితీ కార్యదర్శులకు ఎంపీడీవో దివాకర్ సూచించారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో ఈవోఆర్డీ వెంకటనాయుడు, పంచాయితీ కార్యదర్శులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివాకర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో 16 స్వచ్ఛభారత్ చెత్త సంపద కేంద్రాలు ఉన్నా సక్రమంగా వినియోగంలో లేవని, ఈ కేంద్రాలన్నింటిని వినియోగంలోకి తీసుకుచ్చి తప్పనిసరిగా గ్రామాల్లో చెత్త సేకరించి కేంద్రాలకు తరలించేలా చూడాలని సూచించారు. త్వరలోనే వేసవి కాలం ప్రారంభం కానుందని గ్రామాలల్లో ఎక్కడ తాగునీటి సమస్య రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్య సమస్య తలెత్తకుండా మెరుగైన చర్యలు తీసుకోవాలని సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగియనున్నందున,మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నులు, కుళాయి కనెక్షన్ల పన్నులు, షాపుల ట్రేడ్ లైసెన్సులకు పన్నుల వసూళ్లల్లో వేగవంతం చేసి వందశాతం పన్నులను వసూలు చేయాలని పంచాయితీ కార్యదర్శులకు ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు యు.హిదయతుల్లా, అశోక్‌బాబు, మహమ్మద్ రఫి, శ్రీధర్‌రావు, రవిచంద్ర, ప్రవీణ్‌కుమర్, బాబాఫకృద్దీన్, గోవిందురాజులు, మల్లికార్జున, హైమావతి, ప్రభావతి, ప్రవీణ్‌కుమర్, రాజేశ్వరి, పంచాయితీల కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్న జెసి పవన్ రెడ్డి..

**అనంతపురం మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో తాడిపత్రి కి చెందిన జెసి పవన్ రెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎకనామిక్ ఫోరం లో ఆయన పాల్గొనడంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లో ప్రత్యేక చొరవతో అనేక అంతర్జాతీయ స్థాయి కంపెనీలను తీసుకొచ్చేందుకు వారు చూపుతున్న చొరవ ఎంతో గొప్పదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు నారా లోకేష్ చేస్తున్న కృషి ఎనలేనిదని ఆయన కొనియాడారు.





# మేయర్ మొహమ్మద్ వసీంను కలిసిన అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం ను అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం నగర పాలక సంస్థలోని మేయర్ ఛాంబర్ లో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మేయర్ మహమ్మద్ వసీం సలీం ను కలసి మొక్కను అందించి .ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

# పింఛన్ల వెరిఫికేషన్ పూర్తి : ఎంపీడీవో



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్లలో అనర్హులను గుర్తించి తొలగించడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన పింఛన్ల వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తి అయినట్లు ఎంపీడీవో దివాకర్ బాబు తెలిపారు. మండల వ్యాప్తంగా పక్షవాతం, కండరాల బలహీనత, ప్రమాద పీడితులు, దీర్ఘకాల వ్యాధి గ్రస్తుల పింఛన్దారుల జాబితాలో 45 మందికి పింఛన్లు పంపిణీ చేస్తుండగా గత రెండు రోజులుగా చేపట్టిన వెరిఫికేషన్ లో అందరిని సంబంధిత వైద్య నిపుణులు పరిశీలించారని, వీటిపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాఘవేంద్ర రాజు, వైద్యులు ఇమ్రాన్ ఖాద్రీ, డాక్టర్ రాజేంద్ర, ఏపీఎం హేమలత, డిజిటల్ అసిస్టెంట్ అశోక్, అనిల్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎస్పీ




పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం డీఎస్పీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కుమార్ ఎస్పీ చాంబర్‌లో బుధవారం జిల్లా ఎస్పీ వి.రత్నని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. గతంలో తాడిపత్రి ట్రైనింగ్ డిఎస్పీగా పనిచేశారు. ధర్మవరం సబ్ డివిజన్లో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..

## – రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

## పాడి రైతులకు సూచన..

రామగిరి మేజర్ న్యూస్ : పశు సంపద, పాడి పెంపకంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని.. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబరంలో పశువులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. మూగజీవాలకు వైద్య పరీక్షలతోపాటు శస్త్రచికిత్సలు, అవసరమైన మందులు ఉచితంగా అందించారు. గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించారు. పశువులు, చిన్న దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు ఉచితంగా అందజేశారు. పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా టీకాలు వేశారు. పాల ఉత్పత్తి పెంచడం, గొర్రెలు, మేకలు, కోళ్లు తదితర వాటికి మాశూచి నివారణ మందులు కూడా అందిస్తున్నట్లు పశు వైద్యులు తెలిపారు. పాడి రైతులతో మాట్లాడి ఈ వైద్య శిబిరాలు ఎంత మేర ఉపయోగపడుతున్నాయన్నది ఆరా తీశారు. గ్రామాలకే వచ్చి పశువులకు చికిత్సలు అందించడం వలన చాలా ఉపయోగాలున్నాయని పాడి రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో ఈ శిబిరాలు ఏర్పాటు చేసిందని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు కూడా పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో పాడి పరిశ్రమ చాలా మందికి ఉపాధినిస్తోందని.. ఇలాంటి సమయంలో పశువుల ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమన్నారు. వైద్యులు తరచుగా ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామాల్లో పాడి రైతులకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.



# నకిలీ బంగారంతో మోసం చేస్తున్న ముఠా అరెస్ట్





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నకిలీ బంగారు చూపి ప్రజలను మోసం చేస్తున్న పది మందితో కూడిన ముఠాను బుధవారం అరెస్టు చేసినట్లు పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి వెంకటేశ్వ రరావు, సీఐ రాఘవన్, స్థానిక ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ముఠా మొత్తం పదిమంది కాగా ఇందులో సోమందేపల్లి మండల కేంద్రానికి చెందిన ఇద్దరు ఈడిగ హరిప్రసాద్ (25), పిచ్చుకుంట్ల మారెప్ప (24), అన్నమయ్య జిల్లాకు చెందిన ముగ్గురు రానా కృష్ణ బాబు (29) గోవిందుల ఆనంద్ బాబు (24) పోమారి బంగారి (32) కర్ణాటక రాష్ట్రం తుమ్ముకూరుకు చెందిన ఇద్దరు నయాజ్ అహ్మద్ (44), ఏ ఆర్ శాంతరాజ్ (28), కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ జిల్లాకు చెందిన ముగ్గురు ఎస్ బాబు (27) షికారి అర్జున్ (35) ఎస్ బాబు (7) ఈ పదిమంది యువకులు పనులు చేయలేక వ్యసనాలకు అలవాటు పడి ఈజీ మనీ సంపాదించాలని ఒక గ్రూపుగా ఏర్పడి అమాయక ప్రజలకు తక్కువ ధరకే బంగారు ఆశ చూపి నకిలీ బంగారు తెప్పించుకొని అందులో నిజమైన బంగారు గుడ్లను కొన్నింటిని చేర్చి మాకు జెసిపి పనులు చేస్తుండగా బంగారం బయటపడిందని మా యజమానులకు తెలియకుండా మేము తీసుకువచ్చి మీకు తక్కువ ధరకే అమ్ముతామని అమాయక ప్రజలకు ఆశ చూపి ఫోన్ ద్వారా పరిచయం చేసుకొని విడపనకల్లు చెందిన ఈశ్వరన్న అతని స్నేహితునికి మాయ మాటలు చెప్పి సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి దగ్గరలో పిలిపించి వారిని మాయ మాటల్లో మభ్యపెట్టి వారి దగ్గర నుండి 9 లక్షల రూపాయలు తీసుకొని పారిపోయారు. బాధితుడు సోమందేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగింది. ముఠా ఆ మొత్తం నుండి ఒక్కొక్కరు 10000 రూపాయల పంచుకున్నారు. అదేవిధంగా కుప్పం మండలం పై పాల్యం గ్రామానికి చెందిన ముని వెంకటేష్ అను వ్యక్తికి ఫోన్లు చేసి అతనిని కూడా పై విధంగా బంగారు దండలు ఆశ చూపి అతని ని సరిగ్గా అదే ప్రదేశానికి ఈనెల 9వ తేదీన పిలిపించి పైన తెలిపిన పదిమంది ముద్దాయిలు బాధితుడు ముని వెంకటేష్ అతని వెంట వచ్చిన వారిని మభ్యపెట్టి అతని వద్ద నుండి పదునాలుగు లక్షల రూపాయలు డబ్బు తీసుకొని వెళ్ళిపోయారు ఈ విషయంపై అతను సోమందేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయడం జరిగింది. బాధితుని మొత్తం నుండి ఒక్కొక్కరు పదివేల రూపాయలు పంచుకున్నారు అయితే రెండవ కేసులో మోసం చేసి సంపాదించిన డబ్బును అందరూ కలిసి పంచుకునే క్రమంలో మొదటి కేసులో మోసం చేసి తీసుకున్న డబ్బులు ఎనిమిది లక్షలు మరియు రెండవ కేసులో 13 లక్షలు వారు పంచుకుంటూ ఉండగా అక్కడ ఉన్నవారు పక్కా సమాచారం అందించడంతో వారిని పట్టుకుని అరెస్టు చేసి వారి వద్ద నుండి ఇరవై ఒక్క లక్ష రూపాయల నగదు, ఐదు మోటార్ సైకిల్ లు, ఐదు కీప్యాడ్ సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజలు అత్యాశకు వెల్ల రాదని, అనవసరమైన ఫోన్ కాల్స్ కు స్పందించరాదని, ఈజీగా డబ్బులు వస్తుందని ఆశపడి ఉన్న డబ్బును పోగొట్టుకోరాదని ప్రజలకు సూచించారు. ఏవైనా ఇలాంటివి జరుగుతున్న సమయంలో ప్రజలు బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. పెద్ద మొత్తంలో డబ్బును స్వాధీనం చేసుకొని ముఠాను పట్టుకున్నందుకు ఈ ఆపరేషన్లో పాల్గొన్న సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## ప్రత్యేక తరగతులకు
# ఉపాహారం పంపిణీ

**- మోడల్ స్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ నాగేంద్ర**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మోడల్ స్కూల్ అండ్ ఇంటర్మీడియట్ కళాశాలలో పదవ తరగతికి, ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు దగ్గర కావడంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు మోడల్ స్కూల్లో అదనపు తరగతులను ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారికి ఉపహార నిమిత్తం పదవ తరగతి విద్యార్థి తండ్రి రామకృష్ణ తనవంతుగా అదనపు తరగతులకు చదువుతున్న విద్యార్థులందరికీ కూడా బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పరీక్షలు ముగిసే వరకు దాతలు కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందు రావాలని వారు కోరారు. ఆసక్తి గల దాతలు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మశ్రీని సంప్రదించాలని తెలిపారు. అన్ని దానాల కన్నా విద్యాదానం ఎంతో గొప్పదని తెలిపారు. దొంగలించ లేనిది విద్య ఒక్కటే అని తెలిపారు. చదువు అనేది భవిష్యత్తుకు మంచి పునాది అవుతుందని తెలిపారు. కావున విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క కష్టాలను గుర్తిస్తూ, గురువులు చెప్పిన పాఠాలను తప్పక నేర్చుకోవాలని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమమును తాను చేపట్టినందుకు దాత రామకృష్ణ కృతజ్ఞతలను తెలియజేశారు. తదుపరి ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో చదువుతున్న పదవ ఇంటర్ విద్యార్థులు సమయం వృధా కాకుండా చక్కగా శ్రద్ధతో చదువుకున్నప్పుడే అనుకున్న ఫలితాలను సాధించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాలలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకై జాగ్రత్తలు తెలియజేసిన ఉపాధ్యాయులు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులమతి నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులతో పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి ఇంటిదగ్గర వెళ్లి పిల్లల యొక్క పదవ తరగతి పరీక్షల నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థి ప్రస్తుత గ్రేడ్ పాయింట్స్ వివరించి చెప్పారు. జిల్లా విద్యాశాఖ మరియు ప్రధానోపా ధ్యాయులు సి, డి గ్రేడ్ల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఓ ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఇలాంటి కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయం అని వ్యక్తం చేస్తున్నారు.

## సేవా కార్యక్రమాలతో
# శాశ్వత స్థానం సంపాదించిన జెవిఎస్



**పురం రాజకీయాల్లో జెవిఎస్ చెరగని ముద్ర**

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం రాజకీయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ప్రముఖులు కొనియాడారు. జెవిఎస్ సంతాప సభ బుధవారం స్థానిక శ్రీ కంచి కామాక్షి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. హిందూపురం పట్టణం, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాల నుంచి పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జేవిఎస్ సన్నిహితులు, సాదుచెట్టి కులస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి జేవీఎస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. జెవిఎస్ తనయులు మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సభలో పట్టణ టిడిపి అధ్యక్షులు డిఇ రమేష్ కుమార్ సభ అధ్యక్షత వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్, సాధుచెట్టి కుల సంఘం అధ్యక్షులు, జేవీఎస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం గౌరవాధ్యక్షులుగా వివిధ రంగాల్లో నిరంతర సేవలందించారని, ఆయన ఆశల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. నమ్ముకున్న వారి కోసం ఎంత వరకయినా వెళ్లి అండగా నిలబడే మహోన్నతులని ప్రశంసించారు. ఈ సందర్భంగా జేవిఎస్ ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జేవిఎస్ మిత్రులు బ్యాంకు శివ కుమార్, నర్సోజి, కురుబ అశోక్ కుమార్, వెంకటేశులు, సాధుచెట్టి సంఘం ఉపాధ్యక్షులు జిసి శ్రీధర్, భాస్కర్, గౌరవ అధ్యక్షులు నంజుండప్ప, టిఎన్ రాజు, జి. రాజు, లక్ష్మీ ప్రసాద్, మంజునాథ్, గంగాధర్, సునీల్, ప్రియా గంగాధర్, రిటైర్డ్ ఆర్ఐ శంకరప్ప, మునిరాజ్, మంగేష్, జిసి రమేష్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని మునిసిపల్ మాజీ చైర్మన్ విద్యాసాగర్, బాలాజీ మనోహర్, జెపికే రాము, మాజీ పిఎ కృష్ణమూర్తి, ఏసీ నాగరాజు, మంచాల మారుతి, పుల్లారెడ్డి, రాయల్ గోపాల్, డాక్టర్లు కేశవులు, అశ్వర్థరెడ్డి, మండల కన్వీనర్ అశ్వర్థ రెడ్డి, అరుణాచల్ రెడ్డి, చిన్నారెడ్డి, దేమకేతపల్లి అంజనప్ప, చలివెందుల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, రిటైర్డ్ డి.ఎస్.పి. చంద్రశేఖర్ రెడ్డి, డి.వి. రాందాస్, నాగరాజు, కౌన్సిలర్లు రఘు, గిరీష్, మల్లికార్జున, నిమ్మకాయల రాము, చంద్రమోహన్ యాదవ్, అంబికా రఘు, ఉదయ్, రామ్మూర్తి, ఫారూక్, కాంట్రాక్టర్లు రంగనాథ్, వైసీ ప్రభాకర్, దుర్గా నవీన్, ఎం.ఇ.ఓ.గంగప్ప, సిపిఐ వినోద్, ఆర్.ఎస్.యు. శ్రీనివాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జేవీఎస్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

## బాల రాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో అయోధ్యలో రామ మందిరం నిర్మాణం జరిగి అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరిగి నేటికీ సంవత్సరం పూర్తయిన సందర్భంగా గోరంట్ల పట్టణంలోని ఫ్రెండ్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాల రాముని చిత్రపటానికి పూజలు నిర్వహించి వడపప్పు బెల్లం పానకంతో తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేదర సాయి చరణ్, మేదర అమర్నాథ్, భాను ప్రకాష్ రెడ్డి, మేదర అనిల్, కేఎం కిరణ్ సాయి రాజశేఖర్, మేదర చిరంజీవి, మేధర రామ్ చరణ్ దాస్, మేదర శ్రీనివాసులు, మేదర మంజు, దిలీప్, మేదర మధుబాబు, ఈడికి రమేష్ అరుణ్ నాయక్, సెల్ పాయింట్ షఫీ మేదర్ కుమార్, మేదర్ శ్రీనివాసులు, మేధర ప్రణీత్, జిఎం సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిరివారం, మానేంపల్లి చెరువు వేలం పాట



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిరివరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సిరివరం మానేపల్లి గ్రామపంచాయతీలకు సంబంధించిన చేపలు చెరువు వేలం వి కిష్టప్ప సిరివరం వారు రెండు లక్షల పదివేల రూపాయలకు అత్యధి,కంగా నిలిచి వేలంపాట దక్కించుకున్నారు. ఈ వేలంలో పదిమంది పాల్గొనగా వి కిష్టప్పకు వేలం పాట దక్కింది. వేలం పాటలో సిరివరం సర్పంచ్ నేత్రావతి, మానేపల్లి సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి , ఈఓఆర్డి ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు సాయి ప్రసాద్, మల్లికార్జున గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొనడం జరిగినది.

## ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో గుర్తుతెలియని వృద్ధుడు మృతి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. చికిత్స కోసం వచ్చిన అతను నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న సందర్శకుల వసతి కేంద్రంలో ఉంటూ జీవనం సాగించేవాడు. అయితే బుధవారం అపస్మారక స్థితిలో పడి ఉన్న అతనిని గమనించిన తోటి రోగులు సమాచారాన్ని వైద్యులకు అందించారు. దీంతో అతనిని పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీల భద్రపరిచారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతని వివరాలు తెలిస్తే ఆసుపత్రి వర్గాలను సంప్రదించాలని కోరారు.

## కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలి

### - డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనయ్‌తుల్లా
### - కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రగా నిరసన కార్యక్రమం




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇనాయ తుల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట సత్యం, హిందూపురం అసెంబ్లీ కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లా ఆధ్వర్యంలో పుట్టపర్తిలో బుధవారం జై బాపూజీ, జై భీమ్, జైసంవిధాన్ అనే కార్యక్రమం ఘనంగా పాదయాత్రగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం పుట్టపర్తిలోని హనుమాన్ దేవాలయం నుండి బయలు దేరి గణేష్ సర్కిల్ వరకు పాదయాత్రగా కొనసాగింది. ఈ సంధర్బంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారీగా అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం, పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం కదిరి అసెంబ్లీ నియోజకవర్గాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు , ప్రజలు హాజరై విజయవంతంగా చేశారు.

## ప్రమాదాలకు నిలయంగా ప్రధాన రహదారులు

### - గుంతలమయంగా చామలూరు నార్పల ప్రధాన రహదారి



నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండలంలోని చామలూరు,నిలువు రాయి నుండి నార్పల వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ప్రధాన తారు రోడ్డులో ఏర్పడిన పెద్దపెద్ద గుంతలను వెంటనే పూడ్చి వేయాలని వాహన దారులు,ప్రయాణికులు,ప్రజలు విన్నవిస్తున్నారు. శింగనమల మండలంలోని చక్రాయపేట నుంచి నార్పల వరకు ఈ ప్రధాన రహదారి ఉంటుందని తెలియజేశారు. గూగూడు పుణ్యక్షేత్రంనకు అనంతపురం, నాయనపల్లి క్రాసు మధ్యలో నార్పలకు సమీప మార్గం కావడంతో ఈరహదారిలో చాలా మంది వెలుతుంటారని తెలియజేశారు.ఈ రహదారి పూర్తి గుంతల మయంగా మారడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రహదారిలో ఎర్పడిన గుంతలను వెంటనే పూడ్చి వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# భూ కబ్జాలను అరికట్టి, పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి : వ్యవసాయ కార్మిక సంఘం



**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :** పుట్టపర్తిలో విలువైన భూములను కబ్జాదారుల నుండి కాపాడి వాటిని పేదలకు ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు బుధవారం నిరసన తెలియజేశారు. అనంతరం కొంతసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లు లేని నిరుపేదలు వ్యక్తిగత అర్జీలతో ఆర్డిఓ కార్యాలయం ముందు బైఠాయించారు. ఇటీవల పుట్టపర్తి రెవెన్యూ గ్రామ పొలంలో విలువైన భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని అన్యాక్రాంతమవుతున్న భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వాటిని కేటాయించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పెద్దన్న, కోశాధికారి వెంకటేష్ ఆర్డీవోను కోరారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ పుట్టపర్తి నగర పంచాయతీ పరిధి చుట్టుపక్కల గ్రామాలలో ఇల్లు లేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలు సొంత ఇళ్ళు , స్థలాల కోసం మండల తాసిల్దార్కు గతంలో 200 మంది వ్యక్తిగత అర్జీలతో దరఖాస్తులు అంద చేశారు. ఇప్పటివరకు తహసిల్దార్ సంబంధిత అధికారులను విచారణ తదుపరి చర్యల కోసం ఆదేశించలేదనీ. సంవత్సరాల తరబడి సొంత ఇల్లు , స్థలాల కోసం పేదలు ఎదురు చూస్తున్నారనీ వీరిలో అత్యధికులు దళిత , గిరిజన , వెనుకబడ్డ తరగతుల వారు. ఉన్నారని చెప్పారు. ఇటీవల కాలంలో గత పది రోజుల నుండి భూస్వాములు కబ్జాలు అరికట్టి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని దరఖాస్తు చేసుకున్న పేదలకు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని , పత్రికల్లో వస్తున్న భూ కబ్జాల విషయాలను పరిశీలించామని అలాంటివి ఏమీ జరగలేదని ప్రాథమిక విచారణలో తేలిందని మరింత సమగ్ర విచారణ కోసం చర్యలు తీసుకొని ఎంతటి వారైనా ఉపేక్షించమని తెలిపారు. అనంతరం పేదల వ్యక్తిగత ఇళ్ల స్థలాల అర్జీలను తహసీల్దార్ వారికి ఇవ్వగా డిప్యూటీ తహసీల్దార్ 15 రోజులు తరువాత అర్జీల ఆధారంగా విచారణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమాదేవి ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు ప్రమీల , సరస్వతి , నూర్జహాన్ , వెంకటరమణమ్మ , పార్వతి , రాధిక , సావిత్రి , చంద్రమోహన్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం పంచాయతీలో శిథిలమైన డ్రైనేజీలు..

### - రోడ్లపైకి మురుగునీరు - ముక్కులు మూసుకుని రోడ్లపై ప్రయాణించాల్సిన దుస్థితి





**పరిగి మేజర్ న్యూస్:** మా పల్లెటూరి వాతావరణం దేవుడు మాకిచ్చిన గొప్పవరం కష్టసుఖాల్లో తోడు ఉండే ప్రజలు ప్రతి ఇంటికి పాడిపశువులు పల్లెల్లో నివసించే మూగజీవాలు ఎప్పుడు చూసినా ప్రజల కష్టాలు ఇవే పల్లెటూరి ప్రజల జీవితాలు అయితే వివరాల్లోకి వెళితే అందరూ మంచోళ్లే ఆ గ్రామ సర్పంచ్ పంచాయి తీ సెక్రెటరీ సతీష్ మంచోళ్లే అంతకన్నా మంచోళ్ళు ఆ పంచాయితీలోని ప్రజలు పరిగి మండలం నరసాపురం గ్రామ పంచాయతీలోని బిరేపల్లి ముద్దిరెడ్డిపల్లి నరసాపురం కొత్తపల్లి పారుశుధ్యం పడకేసింది. డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయి. పల్లెలు దుర్గంధభరితమయ్యాయి. దోమలు అధికం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం వుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అయినా సంబంధిత శాఖ అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలలో సైడు కాలువలు డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో మురుగు నీరు వీధుల్లో ప్రవహిస్తూ దుర్గంధపు వాసనతో పల్లెలు పలుకరిస్తున్నాయి. ఎక్కడ చూసిన పైప్ లైన్ లీకేజీలు నేడు అన్ని శాఖల సిబ్బంది ఉన్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు వున్నా మురుగునీటి కాలువలు పూడిక తీయడం లేదని చీపురు కట్టలతో శుభ్రం చేసినట్లు ఫోటోలు తీసి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసి వెళుతున్నారని నెల నెలా కాకపోయినా మూడు /ఆరు నెలలకు ఒక సారైనా జీతాలు తీసుకొంటున్నారే తప్ప గ్రామాలలో వీధులు కాలువలు శుభ్రం చేయడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి కాలువల్లో బ్లీచింగ్ చల్లడం లేదని వాపోతున్నారు. పల్లెలో అక్కడక్కడ వీధి దీపాలు కూడా వెలగడం లేదు పనులు చేయడం లేదని తెలిపారు. సీజనల్ వ్యాధులు జ్వరాలు పల్లెలో ప్రభలే ప్రమాదం ఉంది. కాలువలో మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు అధికమై విషజ్వరాలు మలేరియా డెంగీ తదితర సీజనల్ వ్యాధులు త్వరగా వ్యాప్తించే ప్రమాదం వుందని విష జ్వరాలు ప్రభలుతున్నాయి బీరేపల్లి గ్రామంలో ప్రజలు మాట్లాడుతూ మా గ్రామంలో ఎంతో కాలంగా కాలువలు పూడికి తీయక పోవడంతో వర్షాలు పడి నీళ్లు నిలబడి దోమలు వ్యాపించి జ్వరాలు వస్తున్నాయి.

దీనిపై సచివాలయ అధికారులకు సర్పంచ్‌కు తెలిపినా పట్టించుకోవటం లేదు. తాగునీటి బోరు దగ్గరే మురుగు నీరు చేరి బోరు బావి కలుషితం అవుతోంది. అయితే మరి మన పంచాయితీ సెక్రెటరీ వయసు పెరగడంతో సచివాలయానికి పరిమితం అయ్యాడో ఏంటో మరి సక్రమంగా పంచాయతీలోని గ్రామాలు అభివృద్ధి గురించి ఆలోచించి ఉంటే చాలా బాగుండు అని ప్రజలు వారి మనసుల్లోనే మాట్లాడుకుంటున్నారు అని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏది ఏమైనప్పటికీ ఉన్నత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎల్‌ఐసి తక్షణ నియామకాలు చేపట్టాలి

కదిరి, మేజర్ న్యూస్ : ఎల్‌ఐసి యాజమాన్యం ప్రకటించిన మేరకు భర్తీ చేయని 2700 అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని క్లాస్ ఫోర్ నియామకాలు చాలా కాలంగా జరగడం లేదని తక్షణమే రిక్రూట్మెంట్ చేపట్టాలని ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కదిరి బ్రాంచ్ అధ్యక్షుడు అవదానం షఫీ ఉల్లా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎల్‌ఐసి కార్యాలయం నందు దేశవ్యాప్త పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల లోనే 5400 మంది ఉద్యోగులు పదవి విరమణ చేశారన్నారు. రాబోయే మరో రెండు మూడు సంవత్సరాల్లో అతి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ పొందనున్నారని తెలిపారు. క్లాస్ 3, 4 క్యాడర్ లలో వెంటనే రిక్రూట్మెంట్ చేపట్టాలన్నారు. లేనిపక్షంలో రాబోవు కాలంలో నూతన నియామకాల కోసం తమ సంఘానికి గుర్తింపు కోసం సమ్మెకు అయినా సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గంగాధర్, కృష్ణారావు, నవీన్, రామకృష్ణ, రమణ, సుచిత్ర ,ఉద్యోగులు పాల్గొన్నారు.





## జిల్లా నూతన అధ్యక్షుడికి సత్కరించిన బీజేవైఎం నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జిఎం శేఖర్ ను బుధవారం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ గత పదవీకాలంలో పార్టీ అభివృద్ధి, పటిష్టత, విస్తరణకు కృషిచేసి, నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచిన జీఎం శేఖర్ అంకిత భావాన్ని గుర్తించిన పార్టీ అధిష్టానం రెండవ సార్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని, జిల్లా లో వారి ఆధ్వర్యంలో ప్రజా సేవకు పునరంకితం అవుదామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ సంక్షేమం, సార్వభౌమత్వ పరిరక్షణ, స్వయం సమృద్ధికి చేపడుతున్న విప్లవాత్మక పథకాలను, ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను, రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న సాయాన్ని ప్రజలలోకి విరియుగా తీసుకొని వెళ్లి ప్రజలతో మరింత బాంధవ్యం పెంచు కొనడానికి కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి బిల్లు కుల్లాయప్ప, తొలిసారి నాయకులు పాల్గొన్నారు.

## సకాలంలో స్పందించారు.. ప్రాణం నిలిపారు..!

### – వైద్యుడిని సత్కరించిన ఉపాధ్యాయ బృందం



పామిడి, మేజర్ న్యూస్ : గుండెపోటుతో ఆసుపత్రికి వచ్చిన రోగిపట్ల సకాలంలో స్పందించి ప్రాణాలు నిలి పిన వైద్యులు రాఘవేంద్రరెడ్డిని బుధవారం ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్క రించారు. వివరాలులోకి వెళితే... గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ టీచర్గా విధులు నిర్వహిస్తున్న కే నాగభూషణం ఈ నెల 3న విధి నిర్వహణలోనే ఛాతిలో నొప్పి రావడంతో సహోపాధ్యాయుడు కులశేఖర్రెడ్డి హుటాహుటిన పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విధుల్లో ఉన్న వైద్యులు రాఘవేంద్రరెడ్డి సకాలంలో స్పందించి ఎంతో విలువైన ఇంజెక్షను ఉచితంగా వేసి ప్రథమ చికిత్స నిర్వహించి జిల్లా కేంద్రంకు రెఫర్ చేశారు. అనంత పురంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఉపాధ్యాయుడు కే నాగభూషణంకు స్టంట్ వేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. సకాలంలో గుండెపోటును గుర్తించి అవసర మైన చికిత్సను అందించి ప్రాణాలు కాపాడినందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయుల బృందం వైద్యుడు రాఘవేంద్రరెడ్డికి శాలువాలు కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఆ వైద్యునికి సహాయ సహకారాలు అందించిన స్టాఫ్ నర్సు శివకు మారి, నర్సులు సుధారాణి, రోహిణిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీ ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యాయులు గోపాల్ నాయుడు, కులశేఖర్రెడ్డి, సీహెచ్సీ వైద్యాధికారి శివకార్తికేయరెడ్డి, వైద్యులు షర్మిల, కమలాధర్, మనీషా, మహేష్కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జక్కేపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహణ..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలో గల జక్కేపల్లి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజలు తమ పశువులకు చికిత్స మరియు మందులను అందుకోవడం జరిగినది అనంతరం వెటర్నరీ సిబ్బంది పశువుల యజమానులకు వ్యాధుల నివారణ చర్యలు పశువుల సంరక్షణ వాటిపై అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ,సర్పంచ్ రంగనాథ్,మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్,వెటర్నరీ సిబ్బంది హరినాథ్ రెడ్డి,శివ,మల్లప్ప రంగదామప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల కోసం సీపీఐ ఇంటింటా సర్వే

### – జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి దరఖాస్తుల స్వీకరణ – సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గ్రామ పంచాయితీల్లో ప్రజలకు ఇళ్ల నివేశ స్థలాలు మూడు సెంట్లు, పట్టణ ప్రజలకు 2 సెంట్లు చొప్పున ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించడాన్ని స్వాగతీస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఇటివల 26 జిల్లాల కార్యదర్శులు, పట్టణ కార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య కార్యదర్శులు సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా మూడు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదిందించినట్లు తెలిపారు. ప్రధాన అంశంగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఇచ్చిన ఒకటిన్నర సెంట్లను మూడు సెంట్లుగా, పట్టణాల్లో 1 సెంటు రెండు సెంట్లుగా చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కసం ప్రభుత్వం ఇస్తున్న రూ.4లక్షలను పెరిగిన ధరల దృష్టిలో పెట్టుకుని రూ.5 లక్షలకు పెంచాలన్నారు. 10 సంవత్సరాల కాలం పాటు నివాసముంటున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దుచేసి, పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ గతంలో ప్రతిపక్షంలో ఉండగా వామపక్షాలతోపాటు స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించిందని, అధికారం చేపట్టాక మళ్లీ స్మార్టీమీటర్లు బిగించడానికి ప్రయత్నిస్తూ మరో రూ.7 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారని, ఇది సరైంది కాదని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్పై అవమానించేలా వ్యాఖ్యలు చేసిన అమిత్షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘు జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయండి

### – మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎక్కడా చీకట్లు కనిపించకూడదని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం అధికారులను ఆదేశించారు.నూతనంగా కొనుగోలు చేసిన వీధి దీపాలు, పుష్ కార్ట్స్ లను మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి,కమీషనర్ మల్లికార్జున రెడ్డి లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రూ.30 లక్షల వ్యయంతో 682 వీధిలైట్లు,రూ.10 లక్షలు వెచ్చించి 47 పుష్ కార్ట్స్ లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు.నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరిన ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు. అదే విధంగా నగరంలో పారిశుద్ధ్య మెరుగుకు నూతనంగా 47 పుష్ కార్ట్స్ లను అందుబాటు లోకి తీసుకువచ్చామని,వీటి ఏర్పాటు ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సులభతరమవుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పాలకవర్గం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, అభూసాలేహా, బాలాంజనేయులు, శేఖర్ బాబు,ఈఈ షాకిర్ హుస్సేన్,డిఈ ద్రాక్షాయణి,ఏఈ సాయినాథ్‌బాబు, వైసీపీ నాయకులు దాదా,రవీంద్ర రెడ్డి,రవి,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### – వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు మరియు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో ఛత్రం పంచాయతీ పరిధిలోని ఈచ లెడ్డి గ్రామంలో శుక్రవారం కార్యకర్తల ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహిస్తామని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు, మండల కన్వీనర్లు, ఎంపీపీలు,జడ్పిటిసిలు, ఎంపీటీసీలు,సర్పంచులు, పంచాయతీ అధ్యక్షులు, వార్డు మెంబర్లు,మాజీ డీలర్లు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు, మాజీ ఆయుకట్టు ప్రెసిడెంట్లు, వైస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులకు ఈరలక్కప్ప సూచించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మద్యం బెల్టుషాపులను నియంత్రించాలి

### – ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.పద్మావతి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తెచ్చిన నూతన మద్యం విధానంలో గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా వెలిశాయని, రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం విక్రయాలు సాగుతున్నాయని, వీటిని అరికట్టకపోతే ఉద్యమిస్తామని ఏపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏ.పద్మావతి హెచ్చరించారు. బుధవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మద్యం ధరలు తగ్గించామని చెబుతూ.. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని విచ్చలవిడిగా వైన్స్ షాపులు, లిక్కర్ మాల్స్, బార్లు, రెస్టారెంట్లకు అనుమతులు ఇచ్చి మద్యపానాన్ని ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. జనాబా అధిక రద్దీ, గుడి, బడి సమీపంల్లో ఉన్న మద్యం షాపులను తొలగించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ఇళ్లల్లోనే బెల్టు షాపులు నిర్వహించి మద్యంను అమ్ముతున్నారని, ఎంతో పురుషులు, యువతకు గ్రామాల్లో పనులకు వెళ్లకుండా మద్యంకు బానిసై కుటుంబ పోషణను పట్టించుకోవడంపై భార్య, కుటుంబ సభ్యులకు వేధింపులకు గురిచేస్తున్నారని, ఆర్థికంగా ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బెల్టుషాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఎం చేస్తున్నారో.. ఎందుకు నియంత్రించలేకపోతున్నారో అర్థం కావడం లేదని, పరిస్థితి ఇలాగే కొనసాగితే మహిళలతో కలసి పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు నాగమణి పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన సమిష్టి కృషితోనే సాధ్యం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రఘునాథ గుప్త ల పర్యవేక్షణలో ఐసిడిఎస్ సిడిపిఓ గంగ రత్నమ్మ అధ్యక్షతన బాల్య వివాహ నిషేధ చట్టం 2006 నల్లచెరువు మండలంలో అమలవుతున్న తీరు, బాల్య వివాహాల నిర్మూలనకు మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసిల్దారు రవికుమార్ మాట్లా డుతూ నల్లచెరువు మండలంలో ప్రస్తుతం బాల్యవివాహాల స్థితి గతులను అందరితో సమీక్షించారు. అదే విధంగా గ్రామస్థాయి లోనూ, మండల స్థాయిలోనూ అధికారులు సమన్వయం చేసుకుని బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బాల్యవివాహాల నివారణకు మండల, గ్రామ స్థాయిలో వివిధ అవగాహన కార్యక్రమాలను రూపొందించుకొని వాటిని అమలు చేయాలని, ఇకనుంచి ప్రతి నెల బాల్య వివాహాలపై సమీక్ష సమావేశం ఉంటుం దని తెలిపారు. ఏపి ప్రభుత్వ శాఖ అధికారులు బాల్య వివాహ నివారణకు ఏమేమి కార్యక్రమాలు చేశారో చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. మండల ప్రజా పరిషత్ అభి వృద్ధి అధికారి రఘునాథ గుప్తా మాట్లాడుతూ పంచాయతీ స్థాయిలోని సచివాలయాల సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని బాల్య వివాహం జరుగుతుంది అని సమాచారం అందుకున్న వెంటనే అందరికీ సమాచారం ఇచ్చి కలిసికట్టుగా వాళ్ళ వివాహాలను నివారిద్దామని తెలియజేశారు. ఐసిడిఎస్ సిడిపిఓ గంగరత్న మాట్లాడుతూ బాల్య వివాహాలు ఆపిన తర్వాత అలాగే వదిలివేయకుండా ప్రతి 10 రోజులకు ఒకసారి వారి గృహ సందర్శన చేసి ప్రస్తుతం అమ్మాయి స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసు కోవాలి. ఆ అమ్మాయి చదువు కొనసాగిం చేలా చూడాలి అని తెలియజేశారు. పాఠశాల స్థాయిలోనూ బాలికలకు మరియు బాలురకు కూడా అందరం కలిసి అవగా హన కల్పిద్దామని తెలియజేశారు. కిశోర బాలిక గ్రూపులో సభ్యులకు చట్టాల మీద




బాల్య వివాహాల మీద అత్యాచారాల మీద పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారికి వారే రక్షించుకుంటూ, ఇతరులను కూడా రక్షించేటట్లుగా వారి సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది అని తెలియజేశారు. సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయు డు మాట్లాడుతూ గ్రామస్థాయిలోని బాల్య వివాహ నిషేధ, పర్యవేక్షణ కమిటీలకు విస్తృత స్థాయిలో చట్టాలపై బాలల సమస్యల పై, వారి విధులు బాధ్యతలు పైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధి లోని సచివాలయాలలో వివాహ నమోదు రిజిస్టర్ ఉంచి ప్రతి వివాహాన్ని అందులో రిజిస్టర్ చేసేటట్లుగా తాసిల్దార్. ఎంపీడీవో గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ రఫీ మున్నీ సా బాల్య వివాహాలను నివారించడంలో భాగంగా గ్రామస్థా యిలో ప్రజలకు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ శాఖల గ్రామ స్థాయి అధికారులకు ఒక నెలకు సరిపడా అవగాహన కార్యక్ర మాలను రూపొందిం చుకొని వాటిని అమలు చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం రమణప్ప, మెడికల్ సూపర్వైజర్ సుధాకర్, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, మండలంలోని సచివాలయ పంచా యతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీసులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మౌనిక, బాబ్జాన్ పాల్గొన్నారు.

## శివాలయ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి



హిందూపురం మేజర్ న్యూస్ :- రూరల్ మండల పరిధిలో గొల్లపురం గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన శివాలయం అభివృద్ధి కోసం తమ వంతు సహకరించాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు వినతి పత్రం సమర్పించిన ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ రెడ్డి . ఈ సందర్భంగా గొల్లపురం గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎంతో చారిత్రక చరిత్ర గల శివాలయాన్ని దాతల సహకారంతో కోటి 50 లక్షల రూపాయలతో ఆలయ పునర్నిర్మాణం, కళ్యాణ మండపం, నాగదేవత ఆలయం నిర్మించడం జరిగిందని ఇంకా జరగాల్సిన అభివృద్ధి ఉందని వినతిలో పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వినతి పత్రంలో ఉన్న అంశాలను చదివి సంబరపడ్డారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.

## బాలకృష్ణను కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే, మాజీ మంత్రి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు బాలకృష్ణను అనంతపురంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతపురం, రామ్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో బుధవార ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజు విజయోత్సవ పండుగ వేడుకలకు హాజరైన సినీ హీరో ఎమ్మెల్యే బాలకృష్ణ ను వారు కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ నటించిన డాక్ మహారాజ్ చిత్రం ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు .గతంలో భైరవద్వీపం , చెన్నకేశవరెడ్డి సమరసింహారెడ్డి ముద్దుల మామయ్య, వంటి కుటుంబ చిత్రాల్లో అద్భుతంగా నటించారని తెలిపారు. సినీ హీరో నందమూరి బాలకృష్ణ తండ్రి నందమూరి తారక రామారావు కు తగ్గ తనయుడన్నారు. భవిష్యత్తులో సినీ హీరో బాలకృష్ణ ప్రజలకు మంచి చిత్రాలను అందిస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ సినీ హీరోగా ఎన్నో సినిమాల్లో సమాజానికి తగ్గట్లుగా కథలను రూపొందించారని కొనియాడారు .భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్లో సినీ రంగాన్ని అభివృద్ధి పరిచే విధంగా ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు .

## విష జ్వరంతో పాడి పశువు మృతి..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణ పరిధిలో గల వద్రపాళ్యం గ్రామ నివాసి అయిన అలివేలమ్మ కు చెందిన పాడి పశువు అధిక జ్వరంతో బాధపడుతూ మేత నీళ్లు లేకుండా నోటి నుండి నురగలు కక్కుతూ బుధవారం రోజు మృతి చెందినట్లు బాధితురాలు అలివేలమ్మ తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ..వెటర్నరీ అసిస్టెంట్లు ఇచ్చిన మందులకు పాడి పశువుకు జబ్బు తగ్గలేదని ఆమె తెలియజేశారు ఈ పశువుల ద్వారా జీవనం గడుపుతున్న నాకు జీవనాధారంగా ఉన్న పాలిచ్చే పాడి పశువు కూడా చనిపోయింది నాకు ఏ విధమైన జీవనోపాధి కూడా లేదు సంబంధిత అధికారులు స్పందించి నన్ను ఆదుకోవాలని కోరుకుంటున్నాను అంటూ బాధిత మహిళ అలివేలమ్మ తెలియజేశారు

## పింఛన్ల వెరిఫికేషన్ కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఆదేశాల మేరకు బుధవారం కదిరి ఏరియా ఆసుపత్రి నందు జిల్లా మెడికల్ టీం ఆధ్వర్యంలో కంటి చూపుకు సంబంధించి, దివ్యాంగుల పింఛన్లు హెల్త్ పింఛన్లు పొందుతున్న వారి ఇంటికి వెళ్లి జిల్లా మెడికల్ టీం వివరాలు పరిశీలించి తనిఖీ చేశారు. పింఛన్ల తనిఖీ ప్రక్రియను జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ హుస్సేన్, ఎంపీడీవో పోలప్ప, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### జనసేన పార్టీకి శాశ్వత ఎన్నికల గుర్తుగా

## గాజు గ్లాస్ గుర్తు కేటాయించడంపై హర్షం

### - జనసేన పార్టీ కదిరి ఇంచార్జ్ భైరవప్రసాద్

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :అతి సామాన్యులను సైతం రాజకీయాల వైపు అడుగులు వేయాలన్న సంక ల్పం, సమాజంలో మార్పు కోసం 2014 లో జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించినట్లు కదిరి జనసేన ఇంచార్జ్ భైరవప్రసాద్ తెలిపారు. 2019 లో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రెండు చోట్లా పోటీ చేసి ఓటమి చెందినా అధైర్య పడకుండా ప్రజల కోసం ప్రజా క్షేమం కోసం సొంత కష్టార్జితాన్ని ప్రజా సంక్షేమం కోసం వినియోగిస్తూ కృషి చేసి 2024 ఎన్ డి ఏ కూటమి లో కీలక పాత్ర వహించి జనసేన పార్టీ తరఫున 21 అసెంబ్లీ స్థానాల్లో 2 పార్లమెంట్ స్థానాల్లో పోటీ 100కి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించిన పార్టీ జనసేన పార్టీ. అటువంటి పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గాజు గ్లాస్ గుర్తును రిజర్వ్ చెయ్యడం ప్రతి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు హర్షించదగిన విషయం అని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజు గ్లాస్ గుర్తును శాశ్వత ఎన్నికల గుర్తుగా ప్రకటించడాన్ని స్వాగతిస్తూ కదిరి పట్టణంలో జనసేన పార్టీ నాయకులు, పట్టణ కమిటీ సభ్యులు , కార్యకర్తలు పాల్గొని పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అభినందనలు తెలిపారు.



## విద్యార్థులకు క్విజ్ పోటీలు



యాడికి, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాయలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయులు క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ క్విజ్ పోటీలలో రాయల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుచుకోగా, యాడికి కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థినిలు ద్వితీయ బహుమతి, యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతిని గెలుచుకున్నట్లు మండల విద్యాధికారి కాసెప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు లక్ష రూపాయలు డిడి అందజేత

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బాలకృష్ణ కు ఎల్ఆర్జి విద్యాసంస్థల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామ్మూర్తి, సెక్రటరీ బాలసుందరం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో ఘన సత్కారం చేశారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ కు లక్ష రూపాయలు డిడిని ఎమ్మెల్యే బాలకృష్ణకు అందజేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్‌కి లక్ష రూపాయలు అందజేసిన ఎల్ ఆర్ జి విద్యాలయం సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు, ఏవో సంజీవరెడ్డి, హెచ్ఎం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





## దానిమ్మ పంటకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని దుండగులు

మడకశిర, మేజర్ న్యూస్ :పచ్చని దానిమ్మ పంటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టిన ఘటన మండల పరిధిలోని రేకులకుంట గ్రామం లో చోటు చేసుకుంది. కౌలు రైతు అశ్వత్తనారాయణ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని రేకులకుంట గ్రామంలో మడకశిర పట్టణానికి చెందిన కౌలు రైతు అశ్వర్థ నారాయణ కు చెందిన దానిమ్మ పంటకు గుర్తుతెలియని దుండగులు బుధవారం నిప్పు పెట్టారని రైతు అశ్వత్తనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 2500 దానిమ్మ చెట్లు కాలి బూడిద కావడంతో దాదాపు 30 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని రైతు అశ్వత్త నారాయణ తెలిపారు. నష్టపోయిన తనను కూటమి ప్రభుత్వం వెంటనే ఆదుకుని తక్షణ సాయం ప్రకటించాలని రైతు అశ్వత్త నారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని నల్లగుట్లపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్న 6 మంది విద్యార్థినీలకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కంటి పరీక్ష సహాయకులు గణేష్ రెడ్డి మాట్లాడుతూ గత నెల రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమంలో భాగంగా 246 విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిం చడం జరిగింది. అందులో 6 మంది బాలికలకు దృష్టి లోపం ఉందని గుర్తిం చి వారికి ఉచితముగా కంటి అద్దాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, కొక్కంటి ప్రభుత్వ వైద్యశాల సూపర్వైజర్ సావి త్రమ్మ , హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్త కళావతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

**– ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే జెసి ఆస్మిత్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే జెసి ఆస్మిత్ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన బుధవారం నగరూరు, తూట్రాలపల్లి (రామరాజు పల్లి, కొత్తపల్లి) గ్రామాలలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సభలు లో పాల్గొన్నారు. గ్రామసభల ద్వారా జెసి అష్మిత్ రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకొని సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## హరే సముద్రం గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహణ..

మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలోగల హరే సముద్రం గ్రామంలో వెటర్నరీ డాక్టర్ నాగబాబు ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు తమ పాడి పశువులు ఆవులు మేకలు గొర్రెలకు పశువైద్య శిబిరం ద్వారా మందులను తీసుకోవడం జరిగినది. అనంతరం పశువుల సంరక్షణ విధానం వాటికి వచ్చే వ్యాధులను ముందుగానే పసిగట్టి తగిన చర్యలు తీసుకుని వ్యాధిని నివారించే విధంగా పశువైద్య చికిత్సలు తీసుకోవాలని వెటర్నరీ డాక్టర్ నాగబాబు గ్రామంలోని పశువుల యజమానులకు అవగాహన కలిగించారు.



# వడ్డెర్ల సంక్షేమం కోసం కృషి చేస్తా

**– రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ల మురళి – కుంచపు వెంకటేశులు ఆధ్వర్యంలో ఘన సత్కారం**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వడ్డెర్ల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ల మురళి పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా దేవళ్ల మురళి ఎన్నికైన సందర్భంగా.. బుధవారం నగరంలోని వడ్డెర్ల సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు కుంచపు వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 లక్షల వడ్డెర జనాభాను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా 50 ఏళ్ల వయసుకు పెన్షన్ అందించాలని కోరుతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే కొండ క్వారీలలో 35శాతం వడ్డెర్లకు కేటాయించాలని, రాయి కోత విషయంలో ప్రమాదానికి గురైన వారికి బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెర్ల సంఘం కోసం కష్టపడి పని చేస్తున్న వారికి తగిన పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. నూతన కమిటీ ఎంపిక చేశారు. జిల్లా కార్యనిర్వాహణ అధికారి డి.గంగరాజు, జిల్లా యువజన కార్యదర్శి పి.సురేష్, బాలఅంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నార్పల లక్ష్మి, జిల్లా కార్యదర్శి లక్ష్మన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు మంజునాథ్, రాష్ట్ర యువజన కార్యదర్శి దలవాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడిన ఘనత జగన్‌దే



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటికరణ కాకుండా కాపాడిన ఘనత జగన్‌కే దక్కుతుందని, టిడిపి నాయకులు మాజీ సీఎం జగన్ పై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని వైసీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2021లో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రేవేటు పరం చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి నిలుపుదల చేసిన ఘనత జగన్‌కే దక్కిందని ఆయన అన్నారు. 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు బాబు నష్టాల్లో నడుస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని చూస్తూ ఉన్నారే తప్ప కాపాడే శాశ్వత చర్యలు ఏనాడైనా తీసుకున్నారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వ మనుగడకు కీలకంగా ఉన్న బాబు విశాఖ ఉక్కు కర్మాగారానికి శాశ్వత పరిష్కారం కనుగొనే బలం ఉన్నా కేవలం ప్యాకేజీలతో సరిపెట్టుకోవడం శోచనీయమన్నారు. నాడు సీఎంగా ఉన్న జగన్ ధైర్యంగా ఎవరికి భయపకుండా విశాఖ ఉక్కు పరిశ్రమను, నష్టాల్లో మునిగిపోయిన ఏపీఎస్ ఆర్టీసిని జగన్‌నే కాపాడారాని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, సమీక్షలతో కాలయాపన చేస్తూ,జగన్ పై అపద్దపు విమర్శలు చేస్తున్నారే తప్ప ఇంతవరకు కూటమి నాయకులు ఇచ్చిన హామీలకు అతిగతి లేదని ఆయన విమర్శించారు.

## నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్‌ను కలిసిన సోమందేపల్లి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణ కమ్యునిటీ హాల్ సమావేశ మందిరంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణని పెనుగొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వారు ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం బీసీల సంక్షేమం కోసం ఆవిర్భవించిన పార్టీ అని తెలియజేశారు. బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు మనోహర్, ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ,సంజీవరాయుడు, రామకృష్ణ,మహేష్,పాపన్న, మూర్తి, బాలకృష్ణ,శివకృష్ణ పాల్గొన్నారు.

## నేడు రౌండ్ టేబుల్ సమావేశం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాయలసీమ జిల్లాల ప్రధాన నీటి వనరైన హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను నిలిపివేయాలని, కాలువ సామర్థ్యాన్ని 10వేల క్యూసెక్కులకు పెంచాలని, ఆయకట్టుకు నీరివ్వాలని ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం కోసం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## బిజెపి జిల్లా నూతన అధ్యక్షునికి శుభాకాంక్షల వెల్లువ

**– మండల వ్యాప్తంగా బిజెపి శ్రేణుల నుంచి అభినందనల వెల్లువలు**

**– క్రమశిక్షణ నాయకుడుగా గుర్తించి బిసి సామజిక వర్గానికి పెద్దపీట వేసిన బిజెపి రాష్ట్ర నాయకత్వం**



కూడేరు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షునిగా కూడేరు మండలం, కడదరకుంట గ్రామానికి చెందిన బీసీ సామజిక వర్గానికి చెందిన కొనకొండ్ల రాజేష్‌ను బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో మండల వ్యాప్తం గా పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకుడు బి గోపాల్, కె మనోహర్ లు కూడేరు లో విలేకరులతో మాట్లాడుతూ కొనకొండ్ల రాజేష్ సామాన్య కుటుంబం నుండి వచ్చి అంచెలంచెలుగా జిల్లా అధ్యక్షస్థాయి నాయకునిగా ఎదగడం అభినందనీయమని గత ఐదు సంవత్సరముల నుండి భారతీయ జనతా పార్టీలో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు తీవ్ర స్థాయిలో కష్టపడ్డాడని, ఉరవకొండ నియోజకవర్గం గత ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ గెలుపు కోసం నిరంతరం కృషి చేశాడని బిజెపి కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేసారన్నారు. అతన్ని జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమించడం పార్టీకి శుభపరిణామం అలాగే కూడేరు మండల ప్రజలకు గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరంలో భారీ చోరీ

## భారీ స్థాయిలో బంగారు నగదు అపహరణ - సవీర ఆసుపత్రి సమీపంలోని రాజహంస స్వీట్ హోమ్స్‌లో ఘటన

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాజహంస స్వీట్ హెూమ్స్ లో దొంగలు బీభత్సం సృష్టించారు. మంగళవారం అర్ధరాత్రి అపార్ట్మెంట్స్ లోని ఏకంగా మూడిళ్లలో చోరీలకు పాల్పడ్డారు. నగర శివారులోని రాజహంస స్వీట్ హెూమ్స్ అపార్ట్మెంట్స్ లోని 8, 15, 30 అపార్ట్మెంట్స్ లలో దొంగలు బీభత్సం సృష్టించారు. వారు ఇళ్లలో లేకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో అది గమనించిన వారు మంగళవారం రాత్రి ఏకంగా డోర్లను పగులగొట్టి భారీ ఎత్తున నగదు బంగారు అపహరించుకొని వెళ్లారు. సంబంధిత యజమానులు ఎవరు ఇళ్లలో లేకపోవడంతో దొంగలు తమ చాకచక్యంతో ఇంటి తలుపులను భారీ రాడ్లు కత్తులతో వాటిని అత్యంత చాకచక్యంగా తెరిచి చోరీలకు పాల్పడినట్లు తెలుస్తోంది. వీటికి సంబంధించి సంబంధిత ఇంటి యజమానులు అక్కడికి చేరుకునే తర్వాత జరిగిన మొత్తం చోరీ వివరాలు తెలియాల్సి ఉంది. తొలుత కేవలం ఒక ఇంటిలో మాత్రమే దొంగతనం జరిగిందని భావించారు. కానీ ఆయా ఇళ్లకు సంబంధించిన వారు ఊరిలో లేకపోవడంతో అక్కడ కూడా జోరీ జరిగిందని కాలనీవాసులు అనుమానం వ్యక్తం చేయడంతో వాటిని పరిశీలించగా అందులో కూడా పెద్ద ఎత్తున చోరీ జరిగిందని గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి తన కుమార్తె వివాహాని కోసం దాచి ఉంచిన బంగారు ఆభరణాలు, వారికి సంబంధించిన కూడా దుండగులు ఎత్తుకెళ్లారు. దీంతో సమాచారం అందుకున్న నాలుగవ పట్టణ పోలీసులు పోలీసు జాగిలంతో చుట్టుపక్కల వెతికించారు. అయితే ఈ సంఘటనలో భారీ ఎత్తున చోరీ జరిగినట్లు సంబంధిత స్థానికులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా చోరీ జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.









# రీసర్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** లిఅనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి బుధవారం సాయంత్రం మీ సేవ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), ఫ్రీ హెూల్డ్, ఆర్ఓఆర్, హెూల్డ్ చేయబడిన మరియు రిజిస్టర్ చేయబడిన భూములపై ??సమగ్ర వివరణాత్మక విచారణ, రెవెన్యూ (భూములు) శాఖ 22-ఎ నుండి ఫ్రీహెూల్డ్/తొలగించబడిన భూముల రీ-వెరిఫికేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓ, తహసిల్దార్, డివిజనల్ సర్వేయర్లు, జిల్లా రిజిస్టర్, ల్యాండ్ సెక్షన్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రీసర్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో రీ సర్వే సంబంధించి ఇప్పటివరకు 198 గ్రామాలలో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని, మండలాలలోని పైలెట్ ప్రాజెక్టుగా గ్రామాన్ని ఎంపిక చేసుకొని, 2 విలేజ్ సర్వేయర్లు, ఒక విఆర్ఓ, విఆర్ఏతో కూడిన ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలా ఐదు టీములు ఉంటాయని, దీనిలో నాలుగు టీంలు ఫీల్డ్ లో ఉంటాయని, ఒకటి టీం ద్వారా రైతులకు సమాచారం ఇచ్చి, నోటీసులు ఇచ్చి, అవగాహన కల్పించి రైతుల భూములను వారి రికార్డు ప్రకారం వారికి కొలతలు వేసి ఇచ్చే విధంగా పనిచేస్తారన్నారు. ఎక్స్ టెంట్ వేరియేషన్ లేకుండా చూడాలని ఆర్ఎస్డిటిలు (రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ ) పూర్తి బాధ్యత వహించాలన్నారు. అలాగే రీసర్వేకు సంబంధించి న నాణ్యమైన పరిష్కారం మార్గం చూపాలని తెలిపారు. మీ సేవకు సంబంధించిన సేవలలో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండగా, అనంతపురం జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు. ప్రతి శుక్రవారం మూడు గంటలకు చుక్క భూములు, 22-ఎ లపై డిస్టిక్ లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి పనులు పూర్తి చేసే విధంగా చూడాలని సూచించారు. చుక్కల భూములకు సంబంధించి డి.హిరేహల్ మండలంలో ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని 15 రోజుల లోపల పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. రీఓపెన్ సర్టిఫికెట్లను పరిశీలిస్తే తాడిపత్రిలో ఎక్కువగా ఉన్నాయని, సాంకేతిక లోపం వల్ల వాటిని పరిష్కరించలేకపోయామని, త్వరలో పరిష్కరిస్తామని తహసీల్దార్ అన్నారు. వీటిని త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలకు ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో రికార్డ్స్ ఆఫ్ రైట్స్ సంబంధించి గుత్తిలో 168 పెండింగ్లో ఉన్నాయని తహసీల్దార్ ను అడగగా, వీటిలో ఎక్కువశాతం మిగులు భూమికి సంబంధించి ఎక్కువగా ఉన్నాయని, వాటికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, వాటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు. మిగులు భూమికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ ల సహాయంతో వాటిని పూర్తిచేయాలని అన్నారు. జిల్లాలో ఫ్రీ హెూల్డ్ ల్యాండ్, గ్రీవెన్స్ ప్రతిరోజు రివ్యూ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పనులను పూర్తి చేసేంతవరకు నిరంతరం గ్రామస్థాయి విలేజ్ అసిస్టెంట్ నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు క్రమ పద్ధతి ద్వారా పనులను పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలే ఎక్కువగా ఉన్నందున వాటిని పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులకు, రెవెన్యూ పనులే అప్పగించి నాణ్యమైన పరిష్కారం ప్రజలకు అందించే విధంగా సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, రీ సర్వే ఎడి రూప్ల నాయక్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



